


టీటీడీ ఆధ్వర్యంలో రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో శనివారం జరగనున్న వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవానికి చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ కల్యాణానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్న దృష్ట్యా ఏర్పాట్లను బుధవారం టీటీడీ ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్ పరిశీలించారు.

వేంకటేశ్వరుని కల్యాణం చూతము రారండి...





వెంకటపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో వేస్తున్న భారీ గుడి సెట్టింగ్స్

8

మామూళ్ల... కిక్



మత్తులో పల్లెలు..

బాపట్ల జిల్లాలో 700, ఉమ్మడి గుంటూరు జిల్లాలో పదివేలకు పైగా బెల్టు షాపులు ఉన్నట్లు తెలుస్తుంది. పల్నాడు జిల్లా పరిధిలోని ఓ ప్రజా ప్రతినిధి గ్రామంలో ఆరు మద్యం బెల్ట్ షాపులు ఉన్నాయి. అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే మంచినీటి సరఫరా లేని ప్రాంతాల్లో కూడా మద్యం అందుబాటులో ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

రోడ్లపైనే మద్యపానం.. ఎక్కడంటే అక్కడ బెల్ట్ దుకాణాలు.. కావాల్సిన మద్యం ఎనిటైం డోర్ డెలవరీ.. యథేచ్ఛగా ఎమ్మార్పీ ఉల్లంఘనలు.. వేళలు పాటించని దుకాణదారులు.. శృతి మించిపోతోన్న మందుబాబుల ఆగడాలు.. అయినా అటు పోలీసు.. ఇటు ఎక్సైజ్ అధికారులకు పట్టడంలేదు. ప్రజలు మద్యం ఇబ్బందులపై ఫిర్యాదులు చేస్తున్నా ఆయా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదు. మద్యం దుకాణదారుల నుంచి వసూలు చేసే మామూళ్లే ఇందుకు కారణమని తెలుస్తోంది. మామూళ్లు దండుకోవడంలో బిజిబిజీగా ఉన్న ఎక్సైజ్, పోలీసు శాఖలు మద్యం అక్రమాలపై దృష్టి సారించడంలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. అడిగినంత ఇవ్వండి.. అమ్ముకోండని అధికారులు అభయం ఇస్తుండటంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో మద్యం వ్యాపారులు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కేస్తున్నారు. ఆయా శాఖలు దుకాణానికి నగదు ఫిక్స్ చేసి మరీ నెలవారీగా వసూలు చేస్తున్నారు. మద్యం వ్యాపారులు మామూళ్లు ఇవ్వడం సర్వసాధారణమైనా ప్రస్తుతం ఆ మొత్తాన్ని అమాంతం పెంచేశారు. దీంతో ఆ భారాన్ని వ్యాపారులు మద్యం విక్రయాలు, ఎమ్మార్పీ పెంచి అమ్ముకోవడంతో సరిపెట్టుకుంటున్నారు. ఈ కారణంగానే మూడు జిల్లాల్లో మద్యం అక్రమాలు యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని తెలుస్తోంది.

- అడిగినంత ఇవ్వండి.. అమ్ముకోండి
- వ్యాపారులను పిండేసేలా అధికారుల దందా
- పల్నాడు జిల్లాలో దుకాణానికి రూ.50 వేలు ఫిక్స్
- బాపట్ల జిల్లాలో రూ.25 వేలుగా నిర్ణయించి వసూలు
- గుంటూరులో రూ.20 వేలు వసూలు చేస్తున్న పోలీసులు
- చెప్పినంత ఇవ్వకుంటే కేసులు.. దాడులని బెదిరింపులు
- మామూళ్ల వసూళ్లలో ఎక్సైజ్, పోలీసు శాఖలు బిజీబిజీ
- నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోని వైనం



(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

మద్యం అక్రమాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ఎక్సైజ్, పోలీసు శాఖలది. అయితే జిల్లాలో ఎక్కడా ఆ పరిస్థితి లేదు. ఒకవిధంగా చూస్తే మద్యం వ్యాపారుల అక్రమాలకు అధికారులే అండగా ఉన్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కారణంగానే జిల్లా కేంద్రం, మారుమూల పల్లె అన్న తేడా లేకుండా మద్యం విక్రయాలు.. మందు బాబుల ఆగడాలు శృతి మించుతున్నాయి. మద్యం వ్యాపారులను పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు పిండేస్తున్నారు. దుకాణాలను దక్కించుకునేందుకు ఇప్పటికే తడిసిమోపెడైన ఫీజులతో వ్యాపారులు అల్లాడిపోతున్నారు. ఈ పరిస్థితుల్లోనూ వసూళ్ల దందాతో అధికారులు వ్యాపారులను పిండేస్తున్నారు. అడిగినంత చెల్లిస్తే మీరు ఏం చేసుకున్నా పట్టించుకోం.. లేకపోతే కేసులు పెడతామని పోలీసులు, దాడులు చేస్తామని ఎక్సైజ్ అధికారులు వ్యాపారులను బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో చేసేదేమీ లేక మద్యం వ్యాపారులంతా సిండికేట్‌గా మారి అధికారులకు నెలవారీగా మామూళ్లు సమర్పించుకుంటున్నారు. మామూళ్ల మత్తులో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తూగుతుండగా వ్యాపారులు యథేచ్ఛగా బెల్ట్ షాపులను నిర్వహించుకుంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 337 మద్యం దుకాణాలు, 159 బార్లు ఉండగా వసూళ్ల మొత్తం నెలకు సుమారు కోటి రూపాయలపైనే ఉన్నట్లు తెలుస్తోంది. నెలకు రూ.20 వేలు చెల్లించాల్సిందేనని పట్టుబడుతూ అలా చెల్లించని వారిని లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఇబ్బంది పెడుతున్నట్లు వ్యాపారులు వాపోతున్నారు. అమాంతం పెంచగా వచ్చిన నగదులో కొంత మొత్తాన్ని కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు అధికారులు పంచుకుంటున్నట్లు సమాచారం. పల్నాడు జిల్లా పరిధిలోని వ్యాపారుల నుంచి ఎక్సైజ్ శాఖలో ఉన్న మూడు విభాగాలతోపాటు పోలీస్ శాఖ కూడా మామూలు వసూలు చేస్తున్నట్లు (మిగతా 8వ పేజీలో)

- గుంటూరు ప్రతి మద్యం దుకాణం నుంచి నెలకు రూ.20 వేలుగా మామూళ్లను పోలీసు శాఖ ఫిక్స్ చేసినట్లు సమాచారం. గతంలో ప్రతి షాపు నుంచి నెలకు రూ.10 వేలను అందజేసే వారు. అయితే తాజాగా కొంత మంది పోలీసు అధికారులు ఈ మామూళ్ల మొత్తాన్ని అమాం తం పెంచేశారు. నెలకు రూ.20 వేలు చెల్లించాల్సిందేనని పట్టుబట్టారు.
- పల్నాడు జిల్లాలో మద్యం షాపుల మామూళ్ల దందా యథేచ్ఛగా కొనసాగుతున్నది ఒక్కొక్క షాపు నుంచి నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేలు వసూలు చేస్తున్నారు ఎక్సైజ్, పోలీస్ శాఖలు నెలవారీగా మామూళ్లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.
- బాపట్ల జిల్లాలో మద్యం దుకాణదారులకు నెల వారీగా ఎక్సైజ్‌శాఖ మామూళ్లను ఫిక్స్ చేసినట్లు సమాచారం. ఒక్కో దుకాణం నుంచి రూ.25 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో బెల్ట్ దుకాణాల నుంచి కూడా ప్రత్యేకంగా నగదు సూలు చేస్తున్నారు. ఇలా వసూలు చేసిన మొత్తం నెలకు దాదాపు రూ.30 లక్షల వరకు ఉన్నట్లు మద్యం షాపుల యజమానులే చెబుతున్నారు.

బరితెగింపు

గ్రామాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తే బెల్టుతీస్తాం.. ఎమ్మార్పీ నిబంధనలు ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం.. మద్యం విషయంలో నేతల జోక్యాన్ని సహించేది లేదు.. అని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరికలు చేసినా క్షేత్రస్థాయిలో ఎక్కడా వాటిని పట్టించుకున్న నాయకులు కానీ, అధికారులు కానీ లేరు. పైగా దాదాపు ప్రతి గ్రామంలో ఒకటికి మించి బెల్ట్ షాపులను ఏర్పాటు చేయడం ఒక ఎత్తయితే, లైసెన్సు మద్యం షాపుల యజమానులే నేరుగా మద్యాన్ని గ్రామాల్లో డెలివరీ చేయడం బరితెగింపునకు నిదర్శనంగా కనబడుతోంది.

యార్డులో దోపిడీ

- ఏటా రూ.కోట్లలో నష్టపోతున్న రైతులు
- ఆగని బిల్-టూ-బిల్, మచ్చు, దొడ్డికాపలా దొంగతనాలు
- ఎన్ని ప్రభుత్వాలు, అధికారులు మారినా అరికట్టలేని దుస్థితి



గుంటూరు, మార్చి 12 (ఆంధ్ర జ్యోతి): ప్రకృతిని ఎదిరించి.. తెగుళ్ల ను అధిగమించి.. ఆరుగాలం రెక్కల కష్టంతో రైతులు మిర్చి సాగు చేస్తుం డగా.. యార్డుకు వచ్చిన వారు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ప్రభుత్వాలు, పాలక వర్గాలు మారినా... అధికారులు ఎం తమంది వచ్చినా గుంటూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులను దోపిడీ చేసే విధానాలకు అడ్డుకట్ట పడటంలేదు. యార్డులో వేళ్లానుకొని పోయి ఉన్న విధా నాలను రూపుమాపడం ఎవరి తరం కావడం లేదు. బిల్-టూ-బిల్, మచ్చుకాయలు తీసుకోవడం, దొడ్డి కాపలాదారులు టిక్కీలను కోసి కాయలను దొంగలించడం వంటి విధానాలు యథాతథంగానే కొన సాగుతున్నాయి. గతంలో చైర్మన్‌లుగా విధులు నిర్వహించిన మన్నవ సుబ్బా రావు, నిమ్మకాయల రాజ నారాయణ, మార్కెటింగ్ జేడీ కాకుమాను శ్రీనివాసరావు హయాంలో కొన్ని రోజుల పాటు మచ్చు కా యలు తీయనీయకుండా, యార్డులోకి ఇతరులు ప్రవేశించకుండా అడ్డుకున్నారు. దొంగతనంగా తీసుకొచ్చిన మిరపకాయలను యార్డు వెలుపల కొనుగోలు చేస్తున్న దుకాణాలను కూడా మూసేయించారు. దాంతో కొంతమంది నేతలు హమాలీలను ఎగదోసి యార్డులో ధర్నాలు, ఆందోళనలు, ఆఫీసులపై దాడులు చేయించారు.

యార్డులో ఆర్థిక స్తోమత తక్కువగా ఉన్న వ్యాపారుల వద్దకు వచ్చే బడా వ్యా పారులు పరం పేరుతో బిల్ చేస్తున్నారు. రైతు వద్ద అధికారికంగా 2 శాతం, అనధి కారికంగా మరో 2 నుంచి 3 శాతం కమీ షన్ వసూలు చేసి ఇద్దరు పంచుకుంటున్నారు. ఈ బిల్-టూ-బిల్ వ్యాపారం నిత్యం జరుగుతూనే ఉంటుంది.

రైతులు తీసుకొచ్చిన మిర్చిని ఎగు మతి దారులకు చూపించేందుకు టిక్కీలు కోసి ప్లాట్‌ఫాంపై హమాలీలు కుప్ప పోస్తారు. కొనుగోళ్ల తర్వాత ఒక్కో లాట్ నుంచి కేజీ లకు కేజీల మచ్చుకాయలు తీసుకుంటున్నా రు. మచ్చుకాయలు తీసిన తర్వాతనే కాటా లు జరుగుతాయి. దీంతో ఇటు కమీషన్ వ్యాపారి, అటుఎగుమతి దారుడికి ఎలాంటి నష్టం ఉండదు. రైతే నష్టపోతున్నాడు.

రైతులు తీసుకొచ్చిన మిర్చి విక్రయం జరగకపోతే మరుసటి రోజు కోసం దొడ్డి కాపలాదారులకు కాపలాగా పెట్టుకోవాలి. ఇందుకు టిక్కీకి నిర్ణయించిన కాపలా ఫీ జుని వారికి రైతులు చెల్లించాలి. దొడ్డికాపలాదారులు రాత్రివేళ టిక్కీలు కోసి దొంగ తనంగా కాయలు బయటకు తరలిస్తున్నారు.

లీకేజీ వీరుడే.. రింగ్‌లీడర్

- ఆయన కనుసన్నల్లోనే బీఈడీ కోర్సు
- ఏఎన్‌యూలో సెమినార్లకు ఆర్థిక చేయూత
- మూల్యాంకనం నుంచి పరీక్షా కేంద్రాలు ఆయన అనుమతితోనే..

గుంటూరు(విద్య), మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఆయన శాసిస్తాడు.. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం(ఏఎన్‌యూ)లో అధికారులు పాటిస్తారు. బీఈడీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో తాజాగా అరెస్టు అయిన వ్యక్తి వర్సిటీలోని బీఈడీ కళాశాలలో జరిగే అక్రమాలకు, అందుకు సహకరిస్తున్న యాజమాన్యాలకు రింగ్‌మాస్టర్‌గా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. లీకేజీ నిందితుడైన ఇతడి కనుసన్నల్లోనే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బీఈడీ కోర్సు నడుస్తుందంటే ఆశ్చర్యం కాదు. బీఈడీ మూల్యాంకనం విధానాలు.. పరీక్షా కేంద్రాల అనుమతి.. ఇలా అన్ని విషయాల్లో ఆయన ఆదేశాలు జారీ చేస్తాడని వాటిని వర్సిటీలోని కొందరు అమలు చేస్తారన్న ఆరోపణలున్నాయి. వర్సిటీలో బీఈడీ కోర్సుకు సంబంధించిన సెమినార్లు ఆయన ఇచ్చే మామూళ్లతోనే నిర్వహిస్తారన్న విమర్శలు (మిగతా 8వ పేజీలో)

వసూలు ..37.06 శాతమే

- 19 రోజుల్లో రూ.399.71 కోట్లు సాధ్యమేనా?
- మున్సిపాల్టీల్లో మందకొడిగా పన్నుల వసూళ్లు
- మొండి బకాయి దారుల కుళాయిల తొలగింపు
- ఆస్తుల జప్తునకు నోటీసులు జారీ చేస్తున్న అధికారులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఆర్థిక సంవత్సరం గడువు సమీపిస్తోంది. లక్ష్యం భారీగా ఉంది. అయినా మున్సిపాల్టీల్లో పన్నుల వసూలు మందకొడిగా సాగుతోంది. ఈ నెల 31తో ముగియనున్న ఆర్థిక సంవ త్సరానికి ఇంకా రూ.399.71 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. ఇప్పటికి 37.06 శాతమే వసూలైంది. గడువు 19 రోజులు మాత్రమే ఉన్నా ఆస్తి.. నీటి పన్నుల వసూల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. మున్సిపాల్టీల్లో లక్ష్యాల మేర పన్నుల వసూలు జరగడం లేదు. గుంటూరు కార్పొరేషన్ సహా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని మున్సిపాల్టీలలో రూ.635.16 కోట్ల పన్నుకు ఇప్పటి వరకు రూ.235.45 కోట్లు వసూలైంది. ఆస్తి పన్ను రూ.522.23 కోట్లుకు రూ.210.13 కోట్లు, నీటి పన్ను రూ.112.93 కోట్లకు రూ.25.32 కోట్లు మాత్రమే వసూలు చేశారు. ఆస్తి పన్ను వసూలు 40.23, నీటి పన్ను 22.42 శాతాలుగా నమో దయ్యాయి. మొండి బకాయిదారుల కుళాయి కనెక్షన్లను గత కొన్ని రోజులుగా మున్సిపల్ అధికారులు తొలగిస్తున్నారు. అయినా వారిలో చలనం అంతగా ఉండటంలేదు. ఆస్తుల జప్తునకు నోటీసులను జారీ చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మొండిబకాయిదారుల్లో మార్పు వచ్చి పన్నులు చెల్లించేందుకు ముందుకు వస్తారని అధికారులు ఎదురుచూస్తున్నారు. గడువు సమీపిస్తున్న తరుణంలో పన్నులు చెల్లించేందుకు ఇళ్ల యజమానులు ఇబ్బంది లు పడకుండా ఉండేందుకు సెలవు రోజుల్లోనూ పన్ను చెల్లింపు కేంద్రాలు పని చేసేలా అధికారులు ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేశారు. మొండి బకాయిలతోపాటు ప్రభు త్వ సంస్థల పన్ను రూ.కోట్ల లో పేరుకుపోయి ఉంది. పన్నుల వసూళ్లపై పర్య వేక్షణ కొరవడటంతో అధికారులు, సిబ్బంది అలసత్వా న్ని ప్రదర్శిస్తున్నారన్న విమర్శలున్నాయి. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో కొన్ని మున్సిపాల్టీలు చతికి ల పడుతున్నాయి. మార్చి నెలాఖరు కల్లా నూరు శా తం పన్ను వసూలు చేయాలని ఉన్నతాధికారులు న మీక్షిస్తున్నా అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యాన్ని వీడటం లేదు. ఖాళీ స్థలాలు, ప్రకటనల పన్ను వసూళ్లలో కూడా జాప్యం జరుగుతున్నది.

మునిసిపాలిటీల వారీగా ఆస్తి పన్ను వసూలు ఇలా

మునిసిపాలిటీ	వసూలు లక్ష్యం (కోట్లలో)	పన్ను వసూలు (కోట్లలో)	వసూలు శాతం (కోట్లలో)
పల్నాడు జిల్లా :			
నరసరావుపేట	20.59	8.68	42.14
చిలకలూరిపేట	22.40	6.54	29.21
వినుకొండ	6.30	4.86	77.17
సత్తెనపల్లి	8.75	3.97	45.35
మాచర్ల	7.63	3.19	41.84
పిడుగురాళ్ళ	6.97	4.09	58.59
దాచేపల్లి	2.49	1.38	55.51
గురజాల	1.90	1.04	54.82
గుంటూరు జిల్లా :			
గుంటూరు	320.52	104.18	32.50
తెనాలి	30.07	15.45	51.37
మంగళగిరి, తాడేపల్లి	48.98	32.21	65.76
పొన్నూరు	7.40	4.31	58.24
బాపట్ల జిల్లా :			
రేపల్లె	6.57	3.78	57.51
బాపట్ల	12.90	5.41	41.91
చీరాల	13.69	7.43	54.31
అద్దంకి	5.12	3.67	71.80



తాత్కాలిక ఆక్ర మ ణ లు, ప్రకటనలకు సంబంధించిన ప న్ను పక్క దారి పడుతున్నది. రాజకీయ ఫైర వీలతో ఈ పన్ను చెల్లించడం లేదు.

- పల్నాడు జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి రూ.10.38 కో ట్లు బకాయి ఉంది. ప్రైవేటు ఆస్తులకు సంబంధించి రూ.5.05 కోట్లు బకాయి ఉంది. సత్తెనపల్లిలో ఎఫ్‌సీఐకి సంబంధించి రూ.5.20 కోట్లు బకాయి ఉన్నట్లు అధికారులు తెలిపా రు. జిల్లాలోని చిలకలూరిపేట, నరసరావు పేట, మాచర్ల మున్సిపాల్టీలు పన్ను వసూళ్ల లో వెనుకబడి ఉన్నాయి. చిలకలూరి పేటలో 29.21 శాతం లోపే వసూలైంది. వినుకొండ మున్సిపాల్టీ 77.17 శాతం పన్ను వసూలుతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.
- గుంటూరు జిల్లాలో ఆస్తి పన్ను 4.6.97 కోట్లు, నీటి పన్ను రూ.85.65 కోట్లు వసూలు లక్ష్యం కాగా ఆస్తి పన్ను రూ.144.52 కోట్లు, నీటి పన్ను రూ.17.84 కోట్లు వసూలు చేశారు. గుంటూరు కార్పొరేషన్, తెనాలి మున్సిపాల్టీలో పన్నుల వసూలు దారుణంగా ఉంది. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం (మిగతా 8వ పేజీలో)

నేడు పెన్షన్ అదాలత్

గుంటూరు(విద్య),మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కృష్ణా,గుంటూరు,ప్రకాశం జిల్లాల పరిధిలోని భవిష్యనిధి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించేందుకు నేడు పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పెన్షన్ అదాలత్‌కు ఫిర్యాదులు పంపాలన్నారు. ఫిర్యాదులు ro.guntur@epfindia.gov.inఅనే మెయిల్‌కు, లేదా 9494657469అనే వాట్సప్ నెంబర్‌కు,26409929697 వెబెక్స్ ఐడీకి, పాస్కోడ్ epfo@1234కు పంపాలని సూచించారు.

సీడ్ యాక్సెస్ రోడ్డును పచ్చదనంతో తీర్చిదిద్దాలి

● ఏడీసీ చైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారథి

తుళ్లూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నగరానికి అతి పెద్ద ప్రధాన రహదారి అయిన సీడ్ యాక్సెస్ రోడ్డును పచ్చదనానికి, ప్రకృతి వైభవానికి అనవాలుగా తీర్చిదిద్దాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) చైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారథి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె సీడ్ యాక్సెస్ రోడ్డుపై జరుగుతున్న రోజువారీ నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేసవిలోకి అడుగుపెట్టిన తరుణంలో మొక్కలకు అధిక ఉష్ణోగ్రతలను గ్రహించేశక్తిగా బలాన్ని చేకూర్చాలని సూచించారు. అతి సుందరమైన ఈ రహదారిపై మొక్కల మధ్య ఖాళీలు ఉన్న చోట సూర్యరశ్మిని తట్టుకునే శక్తివంతమైన పూల మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. సీడ్ యాక్సెస్ సెంట్రల్ మీడియన్ మీద డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసి మొక్కలకు సమృద్ధిగా నీరందించాలని జైన్ ఇరిగేషన్ ప్రతినిధి జితేంద్రకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎన్-9 రోడ్డుపై బఫర్‌జోన్ అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు రచించాలని ఉద్యాన అధికారులను ఆదేశించారు. ఏడీసీ నిర్మాణం చేపడుతున్న రహదారులపై ఎక్కడా నీటి నిల్వలకు తావు లేకుండా జాగ్రత్తలను చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీసీ జనరల్ మేనేజర్ కే శ్రీహరిరావు, ఛీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకరరావు, ఉద్యాన విభాగాధిపతి ధర్మజ ఇతర అధికారులు పాల్గొన్నారు.



రాజధానిలో సీడ్ యాక్సెస్ రోడ్డుపై పచ్చదనాన్ని పరిశీలిస్తున్న ఏడీసీ చైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారథి

శ్రీవారికి 9కిలోల బంగారుపూత ఆభరణాలు

● మొక్కు తీర్చుకున్న రాజధాని రైతు

తుళ్లూరు(వెంకటపాలెం), మార్చి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గ్రామం వెంకటపాలెం వేంకటేశ్వర స్వామికి 9కిలోల బంగారు పూత కలిగిన వెండి ఆభరణాలను నేలపాడు రైతు ధనేకుల రామారావు బుధవారం బహూకరించారు. స్వామి చతురహస్తాలకు, శంఖు చక్రాలకు తొడుగు ఆభరణాలు 11.5లక్షలతో చేయించి టీటీడీ అధికారులకు అందజేశారు. వైసీపీ ప్రభుత్వం అమరావతి అభివృద్ధిని నిలిపివేసి రోడ్డు పాలు చేయటంతో ఉద్యమం చేపట్టారు. అందులో నేలపాడుకు చెందిన ధనేకుల రామారావు రైతు సమన్వయ కమిటీ సభ్యులుగా ఉన్నారు. రాజధాని అమరావతిని భగవంతుడు రైతులకు తోడుండి కాపాడాలని వెంకటపాలెం శ్రీవారి ని అప్పుడు మొక్కుకున్నారు. భగవంతుడి దయతో కూటమి ప్రభుత్వంలో పూర్వ వైభవం సంతరించుకోవటంతో మొక్కు తీర్చుకున్నానని రామారావు చెప్పారు. కార్యక్రమంలో వెంకటపాలెం రైతు జేఏసీ నాయకులు లంకా సుధాకరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) డిప్యూటీ ఈవో శివప్రసాద్, సూపరింటెండెంట్ మల్లికార్జున, టెంపుల్ ఇన్‌స్పెక్టర్‌లు రామకృష్ణ, సాయి గణేష్ పాల్గొన్నారు.



టీటీడీ అధికారులకు శ్రీవారి ఆభరణాలు అందజేస్తున్న నేలపాడు రైతు ధనేకుల రామారావు

లీకేజీ వీరుడే.. రింగ్‌లీడర్

(5వ పేజీ తరువాయి)

కూడా ఉన్నాయి. వర్సిటీ ఉపాధ్యాయ విద్య సమావేశాలలో ఉన్నతాధికారులతో కలిసి ఆయన దర్శనమిస్తూ ఉంటాడు. పరీక్షా భవన్‌లోని కొందరి అధికారులతో ఉన్న అత్యంత సాన్నిహిత్యాన్ని ఆసరా చేసుకుని ఏఎన్‌యూలో బీఈడీ కోర్సును శాసిస్తున్నాడు. ఈ లీకేజీ వీరుడు గతంలో పాఠశాల విద్య ఆర్జేడీతో కలిసి బీఈడీ కళాశాల నుంచి లంచాలు తీసుకుంటూ హైదరాబాదులో ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. వైసీపీ హయాంలో పేపర్ల లీకేజీ కేసులో పోలీసుల చేతికి చిక్కాడు. ఇతడు బీఈడీ కళాశాల అనుమతుల పేరిట కళాశాలల వారీగా డబ్బులు దండుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. పేపర్ల లీకేజీ జరిగిన సమయంలో వర్సిటీలో జరిగిన సెమినార్‌కు ఇతను నుంచే ఆర్థిక సహాయం అందినట్లు సమాచారం. వర్సిటీలో ఇటీవల ఓ సెమినార్ వివాదాస్పదంగా మారింది. వర్సిటీ కేటాయించిన 1,25,000 నగదు కాకుండా భారీగా వసూలు చేశారు. ఆ డబ్బులు ఇచ్చిన వారినే ముఖ్య అతిథులుగా ఆహ్వానించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడి అధికారులకు, లీకేజీ కేసులో అరెస్ట్ అయిన వ్యక్తి నరసరావుపేట, తెనాలి, వినుకొండ కళాశాలల నుంచి డబ్బులు ఇప్పించినట్లు చర్చ జరుగుతోంది. పల్నాడు జిల్లాలో జరిగిన రికార్డుల మూల్యాంకనం లో ఒక్కో కళాశాల నుంచి రూ.6000 చొప్పున వర్సిటీ ఆదేశాల ప్రకారం వసూలు చేశారు. మార్కులు మార్పిడి లేకుండా ఒక అధికారితో కుమ్మక్కై మూల్యాంకనాన్ని పక్కదారి పట్టించినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. లీకేజీ రింగ్‌మాస్టర్‌కు చెందిన బీఈడీ కళాశాలలో థియరీ పరీక్షలలో పరస్పర మార్పిడి ద్వారా సెంటర్లు నిర్వహిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం సిబ్బంది లేకపోయినా, తరగతులు నిర్వహించకపోయినా మూల్యాంకనానికి వర్సిటీ నియమించిన ఎగ్జామినర్లను తిరస్కరించినా అధికారితో ఉన్న స్నేహం వల్ల ఆ లీకేజీ రింగ్‌మాస్టర్ విషయంలో వర్సిటీ అధికారులు విన్నకుండి పోయారు. పరీక్ష భవన్‌లో ఒక అధికారితో ఉన్న అనుబంధంతో ఉపాధ్యాయ విద్యలో లీకేజీ స్టార్లు రింగ్ మాస్టర్లు తయారవుతున్నారు.

ఆగిన ఇళ్లకు అదనపు సాయం

◆ ఎస్సీ, బీసీలకు రూ. 50వేలు.. ఎస్టీలకు రూ. 75వేలు
◆ గుంటూరు జిల్లాలో 14,112 మందికి చేకూరనున్న లబ్ధి

గుంటూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పేదల గూడుపై కూటమి ప్రభుత్వం పెద్ద మనసు చూపింది. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ సహాయంతో ఇళ్లు నిర్మించుకుందామని ఆశపడి ఇళ్లు కట్టుకోలేక మధ్యలోనే ఆపేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఇళ్లకు కూటమి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. దీంతో జగనన్న కాలనీల పేరుతో మొదలై అర్ధాంతరంగా ఆగిపోయిన పేదల ఇళ్లు సహా, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మించుకుంటున్న ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తోంది. ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో గుంటూరు జిల్లాలో 14,112 మంది పేదల ఇళ్ల నిర్మాణానికి మోక్షం కలగనుంది. ఎస్సీ బీసీల ఇళ్లకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తోంది. దీంతో ఎన్టీఆర్ నగర్లుగా రూపాంతరం చెందిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి మోక్షం లభించినట్లయింది.

● 14,12 మందికి లబ్ధి: కలెక్టర్ నాగలక్ష్మి

జిల్లలో 14,112 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 6,530 మంది ఎస్సీలకు రూ. 50వేలు, 1,213 మంది ఎస్టీలకు రూ. 75వేలు, 6,369 మంది బీసీలకు రూ. 50 వేల చొప్పున ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అంద జేస్తుంది. అయితే లబ్ధిదారుల ఇళ్లు 2024 డిసెంబరు 10 నాటికి నిర్మాణ దశలో ఉంటేనే ఈ ప్రయోజనం వర్తిస్తుంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.20 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

వైసీపీ ర్యాలీలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి

నగరంపాలెం స్టేషన్‌లో కేసు నమోదు

గుంటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా బుధవారం గుంటూరులో వైసీపీ నిర్వహించిన యువత పోరు ర్యాలీ కార్యక్రమంలో ఓ నేత రెచ్చిపోయాడు. ట్రాఫిక్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ర్యాలీలో వాహనాలను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో వైసీపీ నాయకుడు కానిస్టేబుల్ చెంప చెల్లుమనిపించాడు. మీడియా ప్రతినిధులు సెల్ఫోన్లో ర్యాలీని చిత్రీకరిస్తున్న తరుణంలో ఈ దృశ్యాలు కూడా రికార్డ్ అయ్యాయి. ఇవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ బాబు, వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్య ఆ వీడియో పరిశీలించారు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ నేత నూనె ఉమామహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో దాడి జరిగిందని పానుగంటి చైతన్య, కొరిటెపాటి ప్రేమ్‌కుమార్, రబ్బాని, ధూపాటి వంశీ, బత్తుల దేవానంద్ పాత్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	91, 99, 110
చికెన్ విత్ స్కిన్	176.00
చికెన్ స్కిన్ లెస్	186.00

1,40,254 మిర్చి టిక్కీల విక్రయం

గుంటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 1,39,436 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 1,40,254 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 68,733 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			షార్క్-1	11000	12400
334	9500	13800	బ్యాడిగి 355	10000	13800
నంబరు. 5	10000	14000	సింజెంటా		
273	10000	13000	బ్యాడిగి 5531	10500	12200
341	10500	14500	దేవనూరు డీలక్స్	11500	13500
4884	--	--	ఆర్మూరు	10000	11200
సూపర్ 10	--	--	తాలుకాయలు	5000	7500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ					
తేజ	10500	14000			

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

సీఎం సాబ్.. సహకారం అందించండి

● అసెంబ్లీలో చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే నసీర్


సీఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తల నిధి, ముస్లిం మైనారిటీ లకు రంజాన్ సందర్భంగా స్పెషల్ లీవ్, ఉర్దూ క్యాంపస్ ఏర్పాటు వంటి అంశాల పై సీఎం చంద్రబాబుతో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ చర్చించారు. అసెంబ్లీ సమావేశాలకు బుధవారం హాజరైన ఆయన ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిశారు. కష్టకాలంలో పార్టీని తమ భుజస్కంధాలపై మోసిన కార్యకర్తల కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని సీఎంను కోరారు. ముస్లిం మైనారిటీలు రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనలు ఉంటారని, ముస్లిం మైనారిటీ ఉద్యోగులకు క్యాజువల్ లీవ్ గానీ, స్పెషల్ లీవ్ గానీ మంజూరు చేయాలని విన్నవించారు. సీఎం చంద్రబాబు వాటి ఏర్పాటుకు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.

మహిళా సాధికారత సమష్టి బాధ్యత

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారత అనేది కుటుంబం, సమాజం, ప్రభుత్వాల సమష్టి బాధ్యత అని గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో బుధవారం మహిళా సాధికా రతపై జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు. మహిళా సాధికారత అంటే సామాజిక, రాజకీయ, ఆర్థికంగా అభివృద్ధి చేయట మేనని ఆమె అన్నారు. మహిళలను ఆర్థికంగా వృద్ధిలోకి తేవడానికి డ్వాక్రా సంఘాల ఏర్పాటు అనేది నాడు సీఎం చంద్రబాబు తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయమన్నారు.

● జీరో అవర్లో జరిగిన చర్చలో రోడ్ల మీద పశువుల సంచారం మీద దృష్టి సారించా లని కోరారు. ప్రధానంగా పశువులు రహదారులకు అడ్డంగా కుర్చోవడం, రోడ్లు దాటే సమ యంలో వాహన దారులను గాయాలపాలు చేస్తున్నాయని అన్నారు. ఆ సమస్యకు ఒక పరిష్కారం ఆలోచించి, తగు నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు.

రాజకీయ లబ్ధి కోసం 'యువత పోరు' జగన్నాటకం : మన్నవ


మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాజకీయ లబ్ధిపొందేందుకు వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి మరో జగన్నాటకానికి తెర తీశారని, ఐదేళ్ల పాలనలో యువతను నిండా ముంచేసిన వ్యక్తే నేడు మొసలి కన్నీరు కారుస్తూ నిరసన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం హాస్యాస్పదంగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చినా వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో ఎక్కడా స్పందన లేదన్నారు.

'మనుగడ కోసమే వైసీపీ ఫేక్ పోరాటాలు'

గుంటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాజకీయ మనుగడ కోసమే వైసీపీ ఫేక్ పోరాటాలు చేస్తోంద ని తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మన్నవ వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయిం బర్స్‌మెంటు, వసతి దీవెన సకాలంలో చెల్లించని జగన్ యువత పోరు పేరుతో ప్రజలను మరోసారి మోసం చేస్తూ ఇప్పుడు నిరసనకు పిలుపు నివ్వడాన్ని ఖండిస్తూ గుంటూరు అంబేడ్కర్ సర్కిల్లో తెలుగుయువత, టీఎన్‌ఎస్‌ఎఫ్ నిరసన తెలి పారు. యనమల విజయ్ కిరణ్ రాయపాటి అమృతరా వు, షేక్ ఫిరోజ్ తదితరులు కార్యక్రమంలో మాట్లాడారు. ధర్మతేజ్, హరికృష్ణ, నాగుల్ మీరా, షేక్ షకూర్, మన్నెం శ్రీనివాస్‌రావు, త్రినాద్, దాసు, నాగరాజు, మార్కండేయులు, పూర్ణ, హరీశ్‌పాల్గొన్నారు.

ఎస్‌జీఎస్‌టీ అడిషనల్ కమిషనర్‌గా సౌమ్య

గుంటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): గుంటూరులోని సీజీఎస్‌టీ కస్టమ్స్ అప్పీల్స్ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న నూతలపాటి సౌమ్య డిప్యూ టేష న్ ప్రాతిపదికన రాష్ట్ర జీఎస్ టీ శాఖకు బదిలీ అయ్యారు. రింగురోడ్డు లోని అప్పీల్స్ కా ర్యాలయంలో విధుల నుంచి బుధవారం ఆమె రిలీవ్ అయ్యారు. విజయవాడలో రాష్ట్ర జీఎస్‌టీ అడిషనల్ కమిషనర్‌గా గురువారం బాధ్యతలు చేపట్టనున్నట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

బంగారం మాయంపై కేసు

గుంటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : స్థానిక అరండల్‌పేట పదో లైన్‌లోని ఇండెల్‌గోల్డ్ తాకట్టు వ్యాపారం చేసే సంస్థపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు అరండల్‌పేట సీఐ వీరాస్వామి తెలిపారు. నగరానికి చెందిన ఓ మహిళ 2022 ఫిబ్రవరి నుంచి 2024 మార్చి వరకు విడతల వారీగా ఆ సంస్థలో ఐదున్నర కిలోల బం గారం కుదువ పెట్టింది. అయితే ఆమె పేరుతో 100 గ్రాములు పెట్టి మిగతా బంగారాన్ని వారి వద్ద పని చేసే వారి పేర్లతో కుదువ పెట్టుకున్నట్లుగా రికార్డుల్లో రాసుకున్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కలెక్టర్ల సదస్సుకు పూర్తి వివరాలు అందించాలి

● కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

గుంటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 24, 25 తేదీల్లో జరిగే కలెక్టర్ల సదస్సుకు సంబంధించి అన్ని శాఖలు రాష్ట్ర స్థాయి కార్యాలయం జారీ చేసిన నమూనాలో వివరా లను సిద్ధం చేయాలని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి చీఫ్ సెక్రెటరీ విజయానంద్ పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, కలెక్టర్ల సదస్సు, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, సానుకూల ప్రజాస్పందన, పీ4 సర్వే తది తర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచన లు అందించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు మున్సిపల్, పంచాయతీ శాఖలతో పాటు విద్యాశాఖ, సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ తదితర అన్ని శాఖలు నిర్దేశించిన కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. సచివాలయాల పరిధిలో జరుగుతున్న ప్రజలు, దాతలు, ప్రభుత్వం, భాగస్వామ్యం (పీ4) సర్వే వేగవంతం చేసి సత్వరమే పూర్తయ్యేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో నగరపాలకసంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ఎస్‌కే ఖాజావలి, జడ్పీ సీఈవో జ్యోతిబసు, హౌసింగ్ పీడీ ప్రసాద్, జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణ, పంచాయతీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, ఉద్యానశాఖ అధికారి రవీందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.


సీఎస్ విజయానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కి హాజరైన కలెక్టర్, కమిషనర్, డీఆర్‌వో

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం : డీఈవో


సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో సీవీ రేణుక ప్రత్యేక పరిశీలకులు ఈ పార్వతి

గుంటూరు (విద్య), మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఈనెల 17 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఈవో సీవీ రేణుక వెల్లడిం చారు. బుధవారం డీఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు 29,449 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో బాలురు 15,382 బాలికలు 14067 మంది ఉన్నారని వీరి కోసం గుంటూరు డివిజన్లో 94 కేంద్రాలు తెనాలి డివిజన్లో 56 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు ఇందులో ఆరు సమస్యాత్మక కేంద్రాలను గుర్తించామని ఆయా కేంద్రాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు

కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఈవో తెలిపారు విద్యార్థులకు అవసరమైన బెంచీలు, మంచి వెలుతురులో పరీక్ష రాసేలా తరగతి గదుల్లో ఏర్పాట్లు, తాగునీరు ఇతర మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు.

పది పరీక్షల ప్రత్యేక అధికారి పీ పార్వతి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. ఇప్పటికే దీనిపై డిపార్టుమెంట్ ఆఫీసర్స్ చీఫ్ సూపరిటెండెంట్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసామని వివరించారు.

రెగ్యులర్ పరీక్ష కేంద్రాల్లోనే దూరవిద్య పరీక్షలు

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించే దూరవిద్య పది పరీక్షలు రెగ్యులర్ పదో తరగతి పరీక్ష కేంద్రాల ఆవరణలోనే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలా మొత్తం 21 కేంద్రాల్లో దూర విద్య పరీక్షలు జరుగుతాయని తెలిపారు. దూరవిద్య పది పరీక్షలకు 113 మంది హాజరుకానున్నట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, విద్యాశాఖల సమన్వయంతో ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లు నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు.

ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులకు ఎస్ఎఫ్ఆర్‌సీ చేయూత

● 60 మందికి రూ.10లక్షలు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

గుంటూరు(విద్య), మార్చి 12(ఆంధ్రజ్యోతి): ప్రతిభ గల గ్రామీణ పేద విద్యార్థులకు ఉన్నత సాంకేతిక వృత్తివిద్యలు అభ్యసించేందుకు ఆర్థిక చేయూతనివ్వాలనే సదాశయంతో సొసైటీ ఫర్ రూరల్ స్కాలర్స్ సంస్థను స్థాపించామని సంస్థ కార్యదర్శి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వెల్లడిం చారు. బుధవారం లక్ష్మీపురంలోని ఎన్నారై కళాశాలలో సంస్థ ద్వారా పేద విద్యార్థు లకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆలపాటి ఈ విద్యా సంవత్సరానికిగాను 60 మంది విద్యార్థులకు రూ.10 లక్షలు ఎన్ఆర్ఐ ఎడ్యుకేషనల్ సొసైటీ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మన్నవ రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిబార్, ఆర్వీఆర్ అండ్ జేసీ మధ్య ఒప్పందం

గుంటూరు(విద్య),మార్చి 12(ఆంధ్రజ్యోతి): వైద్య రంగంలో సాంకేతిక వినియోగం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, రోగ నిర్ధారణ, వైద్య పరిష్కారాల్లో నూతన ఆవిష్కరణలకు తోడ్పడేందుకు సిబార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్, ఆర్వీఆర్ అండ్ జేసీసీఈ, ఎస్టీపీ ఫౌండేషన్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరినట్లు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఆధునిక వైద్యసాంకేతిక పరిశోధనలలో కొత్త మార్గాలకు దోహదం చేయనున్నదని రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో సిబార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ డీన్ డాక్టర్ ఎల్ కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ బీ వెంకట రమణారెడ్డి, ఆర్వీఆర్అండ్‌జేసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.


అవగాహన పత్రాలు మార్చుకుంటున్న రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర అమూల్యం

● తులసీ గ్రూపు చైర్మన్ తులసీ రామచంద్రప్రభు

గుంటూరు(విద్య), మార్చి 12(ఆంధ్రజ్యోతి): గ్రామాలు పట్టణాలకు పట్టుకొమ్మలని తులసీ గ్రూపు సంస్థల చైర్మన్ తులసీ రామచంద్రప్రభు అన్నారు. బుధవారం టీజేపీఎస్ కళాశాలలో 'సూక్ష్మ, చిన్న, మధ్య తరహా, అంకుర పరిశ్రమలు.. గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో వ్యవసాయంతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి ఉంటేనే గ్రామీణ ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.అనితాదేవి, చైతన్య గోదావరి బ్యాంకు జీఎం పి.శ్రీనివాసు, జిల్లా పరిశ్రమల కేంద్రం జేడీ జయలక్ష్మి, కళాశాల కార్యదర్శి కేవీ బ్రహ్మం పాల్గొన్నారు.


సావనీర్ విడుదల చేస్తున్న తులసీ రామచంద్రప్రభు తదితరులు

నానో టెక్నాలజీతో నూతన ఆవిష్కరణలు

గుంటూరు(విద్య), మార్చి 12 (ఆంధ్రజ్యోతి): నానో టెక్నాలజీతో నూతన ఆవిష్కరణలు రానున్నా యని నైపర్ అధ్యాపకులు డాక్టర్ శంకరయ్య అన్నారు. జేకేసీ కళాశాలలో బుధవారం మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. డాక్టర్ శంకరయ్య మాట్లాడుతూ స్కోపీ ఆవర్తనాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.గోపిచంద్, కళాశాల చైర్మన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, వర్క్‌షాపు కన్వీనర్ రామ్‌ప్రసాద్, ఆర్ శ్రీనివాసరావు, ఎం.గౌరీశంకర్ పాల్గొన్నారు.

వైసీపీ 'యువత పోరు' నిరసన రచ్చ.. రచ్చ

● కనిపించని విద్యార్థులు.. అంతా కార్యకర్తలు, నాయకులే


నిరసన ప్రదర్శన చేస్తున్న వైసీపీ నేతలు

గుంటూరు, మార్చి 12(ఆంధ్ర జ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిం చాలని డిమాండ్ చేస్తూ వైసీపీ 'యువత పోరు' పేరుతో తలపెట్టిన నిరసన కార్యక్రమం రచ్చ రచ్చగా మారింది. స్వామి థియేటర్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు చేపట్టిన నిరసన ర్యాలీతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు సృష్టించారు. మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, ఆ పార్టీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమా, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఇతర నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యకర్తలంతా కలెక్టరేట్ వద్దకు రాకుండా ముందస్తుగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. పోలీసులు అదుపు చేస్తున్నప్పటికీ బారికేడ్లను నెట్టేసి పైకి లేపి తొక్కేసుకుంటూ ముందుకు సాగి నానా రచ్చ చేశారు. చివరగా కలెక్టరేట్ మెయిన్ గేటు ఎదుట ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద కార్యకర్తలను అదుపు చేశారు. అక్కడ నుంచి కేవలం నేతలను మాత్రమే కలెక్టరేట్‌లోనికి అనుమతించారు. అనంతరం నేతలు లోనికి వెళ్ళి డీఆర్‌వో ఖాజావలికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు అంబటి మురళీకృష్ణ, బలసాని కిరణ్‌కుమార్, డొంతిరెడ్డి వేమారెడ్డి, కార్పొరేటర్ ఆచారి, నూనె ఉమామహేశ్వరరెడ్డి, ఎం. శేషగిరిరావు, నిమ్మకాయల రాజనారాయణ తదితరులున్నారు.

కనిపించని విద్యార్థులు.. వాహన చోదకుల్లో అసహనం

యువత పేరుతో పేరుతో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కోసం వైసీపీ తలపెట్టిన నిరసనలో ఎక్కడా విద్యార్థులు కనిపించిన దాఖలాలు లేవన్న విమర్శలు వినిపించాయి. అంతా పార్టీ నాయకులే కార్యకర్తలను సమీకరించారు. కార్యకర్తలు రెండు గ్రూపులుగా ఏర్పడి ద్విచక్రవాహనాల హారన్లతో కలెక్టరేట్ రోడ్డులో హోరెత్తిం చారు. దాంతో అటుగా రాకపోకలు సాగిస్తున్న వాహనచోదకులు అసహనం వ్యక్తం చేశారు. అసలే ఒక వైపు ఇంటర్ పరీక్షలు, త్వరలో పదో తరగతి పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో వైసీపీ నిరసనలు చేపట్టటం, దానికి విద్యార్థులు దూరంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది.

ప్రజా సమస్యలపై వైసీపీది అలుపెరగని పోరాటం : అంబటి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైసీపీ అలుపెరగని పోరాటం చేస్తుందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బృందావన్‌గార్డెన్స్ కార్యాలయంలో బుదవారం ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ కో ఆర్డినేటర్, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి, మేయర్ కావటి మనోహర్, నూరి ఫాతిమా, డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు, పార్టీ నాయకులు డొంతిరెడ్డి వేమారెడ్డి, అంబటి మురళీకృష్ణ, నిమ్మకాయల రాజనారాయణ ఉన్నారు. బృందావన్‌గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. వైసీపీ యువజన విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి నూనె ఉమామహేశ్వరరెడ్డి కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు.

రివర్స్‌లో ఆవిష్కరించిన పార్టీ పతాకం...

గార్డెన్స్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో అంబటి రాంబాబు ఆవిష్కరించిన పార్టీ పతాకం తొలుత రివర్స్‌లో ఎగురవేశారు. దాంతో పతాకంలోని వైఎస్ఆర్ చిత్రపటం కూడా రివర్స్‌లో కనిపించింది. దాంతో వెంటనే జాగ్రత్తపడిన నేతలు తిరిగి పతాకాన్ని కిందికి దించి పొరపాటు సరిచేసుకొని మళ్ళీ ఆవిష్కరించారు.

హోటల్లో వ్యర్థాలను డ్రెయిన్‌లోకి నేరుగా పంపొద్దు

● కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పరిధిలో హోటల్స్ వ్యర్థాలను డ్రెయిన్‌లోకి నేరుగా పంపకుండా మెష్‌లు ఏర్పాటు చేసుకోవాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కమిషనర్ బుధవారం రైలుపేట, ప్రభుత్వ సమగ్ర వైద్యశాల ఎదుట రోడ్డు, డ్రెయిన్ల ఆక్రమణలు, హోటల్స్ వ్యర్థాలు డ్రెయిన్లలోకి నేరుగా రావడం గమనించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు పలు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ రైలుపేట రోడ్డులో ఆక్రమణలను తొల గించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో డీఈఈలు నాగభూషణం, మధుసూదన్, ఎస్ఎస్ ఆయుబ్‌ఖాన్, కార్పొరేటర్ పి.సమత, ఏఈలు, టీపీఎస్‌లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

15వ తేదీలోగా బకాయిలు చెల్లించాలి

గుంటూరు పరిధిలోని మీడియా డివైజ్ డిస్‌ప్లే బోర్డ్ నిర్వాహకులు ఈ నెల 15లోపు డీస్‌ప్లే ఫీజు బకాయిలు మొత్తం చెల్లించాలని, చెల్లించని వారి బోర్డులను 16 నుంచి తొలగిస్తామని కమిషనర్ శ్రీనివాసులు స్పష్టం చేశారు.


ప్లాస్టిక్ నివారణకు అధికారులు, ప్రజలు సహకరించాలి

స్థానిక రెవెన్యూ భవన్‌లో ఐటీసీ మిషన్ సునేహరకల్, బంగారు భవిష్యత్ ఆధ్వర్యంలో బుధవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులకు ప్లాస్టిక్ నిషేధం, వ్యర్థాల నిర్వహణ, హోమ్, క్లస్టర్ కంపోస్ట్ తయారీ అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది, ప్రజలు సంయుక్తంగా కృషి చేస్తేనే ప్లాస్టిక్ నిలువరించగలమన్నారు.

● 15న రాజధానిలో శ్రీనివాస కల్యాణం
● వెంకటపాలెం ఆలయం ఎదుట భారీ సెట్టింగ్స్


క్రేన్‌తో తరలిస్తున్న ఆలయ సెట్టింగ్ మెటీరియల్

● ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న టీటీడీ ఈవో శ్యామలరావు
● కల్యాణోత్సవానికి హాజరుకానున్న సీఎం చంద్రబాబు


స్వామి వారి కల్యాణ వేదికను పరిశీలిస్తున్న టీటీడీ ఈవో శ్యామలరావు

వేంకటేశ్వరుని.. కల్యాణం చూతము రారండి

తుళ్లూరు,(వెంకటపాలెం) మార్చి 12(ఆంధ్రజ్యోతి) : రాజధాని గ్రామంలోని వెంకటపాలెంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయం కల్యాణోత్సవానికి సిద్ధమవుతోంది. ఈ నెల 15న శ్రీనివాసుని కల్యాణానికి టీటీడీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరోజు టీటీడీ ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్ర 6.30 గంటల నుండి 8.30గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం జరుగుతుంది. దానికిగాను ఆలయం ముందు ఆవరణలో భారీ గుడి సెట్టింగ్స్ వేస్తున్నారు. ఈ ఉత్సవానికి సీఎం చంద్రబాబు హాజరవుతారని అధికారులు తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయనతో పాటు గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్, సీఆర్డీఏ అధికారులు, స్థానిక మండల అధికారులు ఏర్పాట్లపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకూడదు : ఈవో

శ్రీనివాస కల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఈవో శ్యామలరావు సూచించారు. బుధవారం ఆయన వెంకటపాలెంలోని దేవాలయం వద్ద వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా కల్యాణ వేదిక పరిసరాల్లో అవసరమైన గ్యాలరీలు క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు సులభతరంగా స్వామి వారిని దర్శించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి వాహనాలను క్రమ పద్దతిలో పార్కింగ్ చేసేలా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా సూచనలు చేయాలని ఈ సందర్భంగా కోరారు. కల్యాణానికి భజన బృందాలు, శ్రీవారి సేవకులను పెద్ద సంఖ్యలో ఆహ్వానించాలని ఆదేశించారు. జిల్లా టీటీడీ అధికారుల కోసం ప్రత్యేకంగా జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి సీసీ కెమెరాలతో నిరంతరం భద్రతను పర్యవేక్షించాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు సులువుగా వచ్చేందుకు వీలుగా తగినన్ని ఆర్టీసీ బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వామి వారి కల్యాణాన్ని ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని ఆదేశించారు. అత్యవసర సమయంలో తక్షణం స్పందించేలా విపత్తు నిర్వహణ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. భక్తులకు అవసరమైన వైద్య సదుపాయాలు, మందులు, సిబ్బంది, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. భక్తులకు అన్నప్రసాదాలు తాగు నీరు, మజ్జిగ పంపిణీ చేసేందుకు అవసరమైన శ్రీవారి సేవకులను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అనంతరం ఆయన అధికారులతో కలసి కల్యాణ ఏర్పాట్లను పర్యవేశించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీర బ్రహ్మం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


వాహనాల పార్కింగ్‌కు ఆలయం తూర్పు భాగంలో సిద్ధం చేసిన స్థలం


భక్తులు కూర్చునేందుకు సిద్ధం చేసిన ప్రాంగణం

◆ గేదె, ఆవుకు రూ. 30 వేల వరకు బీమా
◆ తెల్లకార్డుదారులు 20 శాతం చెల్లిస్తే చాలు

పశువులకు బీమా...పాడిరైతుకు ధీమా

గుంటూరు సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పశువుల యజమానులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చింది.పాడి పశువులతో బాటు, గొర్రెలు మేకలకు కూడా పశు బీమా పథకాన్ని అమలు పరిచేందుకు ఉత్తర్వులు జారీచేసింది. ఈ బీమా ద్వారా మూడు సంవత్సరాలకు ఒకేసారి ప్రీమియం చెల్లిస్తే రైతుకు ఏ నష్టం వాటిల్లినా పరిహారం అందే ఏర్పాటు చేశారు.నూతన బీమా పథకంలో గేదె,ఆవు విలువ రూ.30 వేలు ఉంటే, మూడు సంవత్సరములకు రూ. 1920 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారు ప్రీమియం సొమ్ములో 20 శాతం అనగా రూ.384 చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ. 1568ని ప్రభుత్వమే పశు యజమానుల తరపున చెల్లించటం జరుగుతుంది. తెల్లరేషన్ కార్డు లేని వాళ్ళు ప్రీమియం సొమ్ములో రూ.960 చెల్లించాలి. మిగిలిన రూ.960 సొమ్మును ప్రభుత్వం చెల్లించటం జరుగుతుంది. గొర్రెలు మేకలకు సంబంధించి గరిష్ఠంగా గొర్రె, మేకకు రూ.6 వేలకు ప్రీమియం మొత్తం రూ.180 చెల్లించాల్సి ఉంది. తెల్లరేషన్ కార్డు దారులు కేవలం రూ. 36 చెల్లిస్తే సరిపోతుంది. తెల్లకార్డు లేని వాళ్ళు రూ.90 చెల్లించాల్సి ఉంటుంది. పశు బీమా పథకం ద్వారా పశువు ప్రమాదము వలన గాని, వ్యాధుల వలన గాని, ప్రకృతి వైపరీత్యాల వలన గాని మరణించినచో ఈ బీమా వర్తిస్తుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఓ నరసింహారావు తెలిపారు. మండలాలలో ఉన్న పశు వైద్యశాలలు, గ్రామీణ పశు వైద్యశాలలు, రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి పశుబీమా చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అగ్నివీర్‌లో నియామకాలకు 13 జిల్లాలకు నోటిఫికేషన్

గుంటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): 2025-26 సంవత్సరానికి 13 జిల్లాల్లో అగ్నివీర్ నియామకాలకు నోటిఫికేషన్ వెలువడిందని ఆర్మీ రిక్రూటింగ్ గుంటూరు బ్రాంచ్ కార్యాలయం డైరెక్టర్ కల్నల్ పునీత్‌కుమార్ తెలిపారు. గుంటూరు, కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఆసక్తిగల అభ్యర్థులు అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, కార్యాలయ సహాయకులు/స్టోర్ కీపర్ టెక్నికల్, వృత్తి నిపుణుల పోస్టుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ ఆన్‌లైన్‌లో జరుగుతుందన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జేవోఐఎన్ఐఎన్‌డీఐఎన్ఏఆర్ఎంవై.ఎన్ఐసీ.ఐఎన్ వెబ్‌సైట్‌లో ఏప్రిల్ 10 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక అభ్యర్థి రెండు వేర్వేరు అగ్నివీర్ కేటిగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష(సీఈఈ) తొలిసారిగా తెలుగు సహా 13 వేర్వేరు భాషల్లో జరుగుతుందన్నారు. అలానే 1.6 కిలోమీటర్ల పరుగు సమయాన్ని 6 నిమిషాల 15 సెకన్లకు పెంచడం జరిగిందన్నారు. అన్ని కేటిగిరీలకు ఎన్‌సీసీ ఏ, బీ, సీ సర్టిఫికెట్ కలిగిన, ప్రతిభావంతులైన క్రీడాకారులు, టెక్నికల్ కేటిగిరీ పోస్టుల కోసం ఐటీఐ/డిప్లొమా అర్హత కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

కల్ప, పొన్న, శేష వాహనాలపై నృసింహుడు

మంగళగిరి సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళాద్రి నృసింహుడు బుధవారం వివిధ వాహనాలపై భక్తులను అలరించారు. ఉదయం కల్పవృక్ష వాహనంపై ఉభయ దేవేరులతో కలిసి ఊరేగిన శ్రీవారు.. రాత్రి పొన్న వాహనసేవలో పాల్గొన్నారు. ఓ వైపు పొన్న వాహన సేవ కొనసాగుతుండగానే శ్రీదేవీ, భూదేవీ సమేతంగా శ్రీనృసింహస్వామి వార్ల ఉత్సవమూర్తులను కొత్త పెండ్లికుమార్తెలు, పెండ్లి కుమారుడిగా అలంకరింపజేసి శేష వాహనంపై గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వాణిజ్య పన్నులశాఖ విశ్రాంత డిప్యూటీ కమిషనర్ ఆకురాతి కోదండరామయ్య అన్నమాచార్య కీర్తలను ఆలపించారు.


కల్ప వృక్ష వాహనంపై దర్శనమిచ్చిన నృసింహుడు

నేడు కల్యాణం... రేపు రథోత్సవం

● హాజరుకానున్న మంత్రి లోకేశ్

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ గురువారం రాత్రి స్వామి వార్ల కల్యాణం జరుగనుంది. శుక్రవారం ఉదయం నృసింహస్వామి వారు అశ్వ వాహనంపై గ్రామోత్సవంలో పాల్గొంటారు. కల్యాణం అనంతరం శుక్ర వారం మధ్యాహ్నం దివ్య రథోత్సవం జరుగనుంది. అశేష జనవాహిని నడు మ జరిగే ఈ రథోత్సవాన్నే మంగళగిరి తిరునాళ్లగా వ్యవహరిస్తారు. 13వ తేదీ రాత్రి జరిగే కల్యాణ మహోత్సవానికి, 14న జరిగే స్వామివార్ల దివ్య రథోత్సవంలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ సతీసమేతంగా హాజరవుతారు. ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్టు దేవస్థానం కార్యనిర్వహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి తెలిపారు.

దివ్యాంగులకు ఇంధనం



● జిల్లాలో 2 వేల మందికి లబ్ధి
● దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు ● 50శాతం రాయితీ కల్పిస్తున్న ప్రభుత్వం

గుంటూరు (తూర్పు), మార్చి 12 (ఆంధ్ర జ్యోతి): కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు తీపి కబురు అందించింది. శారీరక వైకల్యం ఉండి స్వయం ఉపాధి పొందుతున్న వారికి, ప్రైవేటు ఉద్యోగులకు రాయితీపై పెట్రోలు, డీజిల్ అందించనుంది. దీనికి సంబంధించిన గుంటూరు బృందావన్‌గార్డెన్స్, వయో వృద్ధులు, హిజ్రాల, దివ్యాంగుల సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మూడు చక్రాల మోటారు వాహనాలు వినియోగించే దివ్యాంగులకు ఇంధన భారం లేకుండా 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం రాయితీపై ఇంధనం అందించే పథకాన్ని రూపొందించి అమలు చేసింది. అ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని పూ ర్తిగా నిర్లక్ష్యం చేసింది. నిధులను పక్కదారి పట్టించారనే విమర్శలు వినిపించాయి. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి ఈ పథకాన్ని పట్టాలెక్కించింది.

● అర్హులు ఎవరంటే....

స్వయం ఉపాధి పొందుతున్న వారు. ప్రైవేటు ఉద్యోగులు చేసుకుంటూ మూడు చక్రాల మోటారు కల్గిన వాహనాలు వినియోగించే దివ్యాంగులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. వాహనానికి వినియోగించే డీజిల్, పెట్రోల్ ఖర్చులో 50శాతం రాయితీ ఇస్తారు. లబ్ధిదారులు ఇంటి నుంచి పని ప్రదేశానికి వెళ్లే దూరానికి మాత్రమే ఈ రాయితీ వర్తింపజేస్తారు. 2 హెచ్‌పీ సామర్థ్యం ఉన్న వాహనాలకు నెలకు గరిష్ఠంగా 15లీటర్లు, అంతకంటే ఎక్కువ సామర్థ్యం కల్గిన వాహనాలకు 25 లీటర్లు వరకు రాయితీ ఉంటుంది. ఇంధనం కొనుగోలు చేసిన బిల్లులకు వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆ తరువాత రాయితీ మొత్తాన్ని లబ్ధిదారులక ఖాతాలకు జమ చేస్తారు.

● కావాల్సిన పత్రాలు

దరఖాస్తుతో పాటు సదరం సర్టిఫికెట్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం (తొలి పేజీ), ఆధార్ కార్డు, వ్యాపారం లేదా ఏదైన సంస్థలో పనిచేస్తున్నట్టు ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్ వాహన రిజిస్ట్రేషన్ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి.

● జిల్లాలో రెండు వేల మందికి పైగా లబ్ధి

ఇంధన రాయితీ పథకంతో జిల్లాలో రెండు వేల మంది దివ్యాంగులకు లబ్ధి చేకూరుతుంది. గతంలో ప్రభుత్వం అందించిన వెయ్యి మూడు చక్రాల వాహనాలతో పాటు, మరి కొంత మం ది రుణాల ద్వారా మరో వెయ్యి వాహనాలను కొనుగోలు చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకంతో ప్రతి లబ్ధిదారునికి ఏడాదికి దాదాపు రూ 25వేలు వరకు లబ్ధి చేకూరుతుంది.

● సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వం అందజేస్తున్న ఇంధన రాయితీని దివ్యాంగులు సద్వియోగం చేసుకోవాలి. పథకానికి సంబంధించిన నిధులును ప్రభుత్వం కేటాయించింది. ఈ పథకానికి దివ్యాంగులు ఎప్పుడైన దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న తరువాత ఇంధనం కొనుగోలు చేసిన బిల్లులను కార్యాలయంలో సమర్పించాలి. అ తరువాత లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం.

-సువార్త, ఏడీ, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ జిల్లా శాఖ

● ఆర్థిక భారం తగ్గుతుంది



ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకంతో దివ్యాం గులకు ఆర్థిక భారం కొంత మేర తగ్గుతుంది. స్వ యం ఉపాధిని కొనసా గించడానికి, వారికి జీవన నాణ్యతను మెరు గుపరిచేందుకు శక్తి నిస్తుంది. ప్రభుత్వం స్పందించి అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని పునరుద్ధరించడం అభినం దనీయం. దీంతో పాటు గతంలో మూడు చక్రాల వాహనాలు ఇవ్వాలంటూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించాలి.

వెలుగు శివప్రసాదు, విభిన్న ప్రతిభా వంతుల ఆదరణ సేవా సమితి అధ్యక్షుడు

వసూలు.. 37.06 శాతమే

(5వ పేజీ తరువాయి)

కార్యాలయాలకు సంబంధించి 7.10 కోట్లు పన్ను బకాయి పేరుకుపోయింది. వీటి నుంచి రూపాయి కూడా వసూలు కావడంలేదు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల బకాయి రూ.35.64 కోట్లు ఉంది.

- బాపట్ల జిల్లాలో రూ.38.28 కోట్లు లక్ష్యం కాగా రూ.20.29 కోట్లు వసూలు చేశారు. నీటి పన్ను 6.63 కోట్లకు రూ.1.94 కోట్లు వసూలైంది. బాపట్ల మినహా మిగిలిన మున్సిపాల్టీలు 53 శాతానికి పైగా వసూలు చేశాయి. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన బకాయి రూ.3.55 కోట్లు ఉంది. 71.80 శాతం పన్ను వసూలుతో రాష్ట్రంలోనే రెండో స్థానంలో అద్దంకి మున్సిపాల్టీ నిలిచింది.

మామూళ్ల.. కిక్

(5వ పేజీ తరువాయి)

ఆరోపణలున్నాయి. బాపట్ల జిల్లాలో అధికారికంగా 119 మద్యం షాపులు ఉండగా అనధికారికంగా 700 వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వాహకులతో పాటు మద్యం షాపుల యజమానులకు నెల వారీ మామూళ్లను ఎక్సైజ్‌శాఖ ఫిక్స్ చేసినట్లు సమాచారం. నెలకు దాదాపు రూ.30 లక్షల వరకు ముడుపుల రూపంలో ఎక్సైజ్‌శాఖకు ముడుతున్నట్లు మద్యం షాపుల యజమానులే చెబుతున్నారు. బాపట్ల జిల్లాలో ఓ నియోజకవర్గ పరిధిలో ఓ నేత ఏకంగా అయా గ్రామాల్లో బెల్ట్ షాపులు నడిపే వారి జాబితాను ఎక్సైజ్‌శాఖకు పంపి ఆ షాపుల వైపు కన్నెత్తి చూడొద్దని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఇక ద్వితీయశ్రేణి నేతాగణం కూడా ఈ దందాలో అన్నీ తామై వ్యవహరిస్తున్నారని సమాచారం.

యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘన

అధికారులు అడిగినంత మామూళ్లు ఇస్తున్నాం కదా అని మద్యం దుకాణదారులు యథేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. జిల్లా కేంద్రం నుంచి మున్సిపల్ కేంద్రాలు, పల్లెల్లో అక్కడా ఇక్కడ అన్న తేడా లేకుండా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. కొన్ని దగ్గర్ల ఆరుబయటే, ప్రధాన రహదారులపైనే మందుబాబులు మద్యం తాగుతూ అల్లర్లు చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడంలేదు. మందుబాబులు ఆగడాలపై ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు ఆలకించడంలేదు. గ్రామాల్లో వీధివీధినా బెల్టు షాపులు నిర్వహించుకుంటున్నా పోలీసు, ఎక్సైజ్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఇక పలు ప్రాంతాల్లో మద్యం షాపులు వేళలు కూడా పాటించడం లేదు ఎనీ టైం అన్న తరహాలో కొన్నిచోట్ల మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. మద్యం షాపులకు పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వకపోయినా సిట్టింగ్‌లు ఏర్పాటు చేసి విక్రయాలు చేస్తున్నారు. దీంతో రెస్టారెంట్ తరహాలో మద్యం షాపులు నడుస్తున్నాయి. సమయాన్ని బట్టి ఎమ్మార్పీకి అదనంగా వసూలు చేస్తూ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. నెలవారీ మామూళ్ల ఫిక్స్ చేసి వసూళ్ల చేసుకునే పనిలో ఎక్సైజ్ శాఖ బిజీగా ఉంటే, అధికార పార్టీ నేతల అండతో ద్వితీయశ్రేణి నాయకులు బెల్ట్ షాపుల నిర్వహించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆయా దుకాణాల్లో ఎమ్మార్పీ ధరకంటే అదనంగా రూ.30 నుంచి 40 వరకు వసూలు చేస్తున్నా అధికారులు కన్నెత్తి చూస్తున్న పాపాన పోవడం లేదు.

ప్రపంచ భవిష్యత్తు భూమి, మొక్కల చేతుల్లోనే..

గుంటూరు సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ భవిష్యత్తు ఆరోగ్య కరమైన భూమి, మొక్కల చేతుల్లోనే ఉందని అమెరికా వ్యవసాయ విద్యాలయం ప్రొఫెసర్ ఎంఎస్ రెడ్డి అన్నారు.


యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో అమెరికా వ్యవసాయ విద్యాలయం ప్రొఫెసర్ ఎం ఎస్ రెడ్డి

లాంఫామ్ లోని ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు శాస్త్రవేత్తలు, విద్యార్థులతో ఆయన ముఖాముఖిగా చర్చించారు. ప్రొఫెసర్ ఎం ఎస్ రెడ్డి మాట్లాడుతూ అమెరికాలో వ్యవసాయ విధానాలు, పరిశోధనలపై వివరించారు. ఈ కార్యాలయంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ శారదా జయలక్ష్మి, పరిశోధనా సంచాలకులు డాక్టర్ వీవీ సత్యనారాయణ, రిజిస్ట్రార్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మందడంలో ప్రపంచ బ్యాంకు బృందం పర్యటన

తుళ్లూరు, (మందడం), మార్చి 12(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు బృందం బుధవారం పర్యటించింది.


మందడం సీఆర్డీఏ కార్యాలయంలో ప్రపంచ బ్యాంకు బృందం

మందడం టిడ్కో ఇళ్లలో నివాసం ఉంటున్న వారిని పలకరించింది. యూనిట్ ఆఫీసును సందర్శించింది. బృంద సభ్యులు రైతులతో ముచ్చటించారు. రాజధాని గ్రామాల్లో ప్రజల ఉద్యోగ ఉపాధి అవకాశాలు, సామాజిక భద్రత, భూములిచ్చిన రైతుల స్థితిగతులు, గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు తదితర అంశాలను తెలుసుకోవడానికి ప్రపంచ బ్యాంకు బృందం పర్యటించినట్టు సీఆర్డీఏ అధికారులు చెప్పారు. సీఆర్డీఏ అదనపు కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ బృంద సభ్యుల కు పేదల టిడ్కో ఇంటి నివాసాలు.. వర్షపు నీరు నిర్వహణ, వాగుల అభివృద్ధి, ప్లాట్ల రిజిస్ట్రేషన్, అమరావతిలో జరిగిన అభివృద్ధి, జరగబోతున్న అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణాలు, రైతుల ప్లాట్లలో అభివృద్ధి గురించి మందడం యూనిట్ కార్యాలయంలో ఎల్‌ఈడీ స్ర్కీన్‌పై వివరించారు.

పశ్చిమ డెల్టాకాల్వకు 1818 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టా కాల్వకు 1818 క్యూసెక్కుల సాగునీటిని బుధవారం విడుదల చేసినట్లు నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.5 అడుగుల నీటి మట్టం ఉండగా, దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 96, రేపల్లె కాల్వకు 146, తూర్పుకాల్వకు 294, పశ్చిమకాల్వకు 135, నిజాంపట్నం కాల్వకు 69, కొమ్మమూరు కాల్వకు 469 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

పసుపు మార్కెట్ యార్డులో బుధవారం జరిగిన వేలంలో 206 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష ధర రూ.8,000, గరిష్ఠధర రూ.10,300, మోడల్‌ధర రూ.9,125 పలికాయి. కాయ కనిష్ఠధర రూ.8,000, గరిష్ఠధర రూ.10,325, మోడల్‌ధర రూ.10,100 పలికాయి.

15, 16 తేదీల్లో వాలీబాల్ టోర్నమెంట్

మంగళగిరి సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 15, 16 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన జట్లు ఈ నెల 13వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని, మంగళగిరి నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులకు మాత్రమే అవకాశం వుంటుందని, మ్యాచ్‌కు ముందు ప్రతి ఆటగాడు ఆధార్, ఓటరు కార్డు చూపించాలని తెలిపారు. వివరాలకు రవి, సెల్: 8885291901, ఏడుకొండలు 9966337306 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

మంగళగిరి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి పట్టణంలోని కేకే మున్సిపల్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు దాతల సహకారంతో పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. వినుకొండకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయ దంపతులు వేములపాటి లక్ష్మీసామ్రాజ్యం, నాగేంద్రంలు ఈ కిట్లను సమకూర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దరియావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా మైనింగ్

● అక్రమ మైనింగ్‌పై హైకోర్టులో పిటీషన్ ● అయినా ఆగని మైనింగ్ దందా

తాడికొండ, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లాం గ్రామంలో అధికార పార్టీ నేతలు అక్రమ మైనింగ్‌కి తెరలేపారు. పర్మిషన్‌లు లేకుండా ఏఎంఆర్ సంస్థ బిల్లులతో గ్రావెల్ తరలించి జేబులు నింపుకుంటున్నారు. అక్రమ మైనింగ్‌పై ఇప్పటికే హైకోర్టులో గ్రామస్థులు కొంత మంది పిటీషన్ దాఖలు దీంతో 15 రోజుల క్రితం మైనింగ్ నిలిపివేశారు. కాని బుధవారం తెల్లవారు జామున మైనింగ్ దందా చేపట్టారు. ట్రాక్టర్లతో ఎడతెరిపి లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారు. ప్రైవేటు వెంచర్లకు ఒక్కో ట్రాక్టర్ రూ.2500 వరకు అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారు. అధికార పార్టీకి చెందిన వారు కావడంతో అధికారులు ప్రేక్షక పాత్ర వహించారు. అయితే హైకోర్టులో పిటీషన్ ఉండటం వల్ల తప్పక రెవెన్యూ సిబ్బంది అడ్డుకోవటానికి వెళ్లారు. ఈ క్రమంలో మైనింగ్ ప్రదేశానికి అధికారులు వెళ్లగా ట్రాక్టర్లు ప్రొక్లెయిన్‌లు తీసుకొని వెళ్లిపోయారు. అక్కడే ఒక ఖాళీ ట్రాక్టర్ ఉండటంతో కేసు నమోదు చేస్తామని అధికారులు తెలపగా ట్రాక్టర్ డ్రైవర్‌లు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో రెవెన్యూ అధికారులు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయటానికి ప్రయత్నించగా ట్రాక్టర్‌లో ఎలాంటి గ్రావెల్ దొరకలేదు గనుక కేసు నమోదు చేయటానికి అవకాశం లేదని పోలీసులు తెలిపారు. దీనిపై తహసీల్దార్ మెహర్‌కుమార్‌ను వివరణ కోరగా.. మైనింగ్ జరుగుతున్న సమాచారం రావటంతో సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపించగా తవ్వే వారు ఎవరూ లేకపోవటంతో వెనక్కి వచ్చేశారని తెలిపారు. అక్రమ మైనింగ్ జరగితే సహించేది లేదని హెచ్చరించారు.

నేడు, రేపు మంగళగిరిలో మంత్రి లోకేశ్ పర్యటన

మంగళగిరి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ గురు, శుక్రవారాల్లో మంగళగిరిలో జరుగనున్న పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. గురువారం సాయంత్రం నాలుగున్నర గంటలకు మంగళగిరి బైపాస్ రోడ్డులో శ్రీసన్ ఫ్లవర్ హ్యాండ్లూమ్స్ షోరూంను ప్రారంభిస్తారు. అనంతరం మంగళాద్రి క్షేత్రంలో 13వ తేదీ అర్ధరాత్రి జరుగనున్న శ్రీలక్ష్మీ నృసింహ స్వామి కల్యాణ మహోత్సవానికి సతీమణి బ్రాహ్మణితో కలిసి హాజరవుతారు. 14వ తేదీ ఉదయం ఎర్రబాలెంలో పునరుద్ధరించిన గోశాలను ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం మూడున్నర గంటలకు శ్రీలక్ష్మీనృసింహ స్వామి రథోత్సవంలో లోకేశ్ పాల్గొంటారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

తాడేపల్లి టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణంలో బుధవారం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను కూటమి నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారిందని చెప్పారు. 11వ వార్డుకు చెందిన మహమ్మద్ మొయిద్దీన్‌కు రూ.379570లు, 16వ వార్డుకు చెంది పీ ఆదిలక్ష్మికి రూ.12 వేలు, 17వ వార్డుకు చెందిన ఎస్ నవ్యభారతికి రూ.103919, 6వ వార్డుకు చెందిన వేముల భూలక్ష్మికి రూ.82729, 3వ వార్డుకు చెందిన బత్తిన శ్రీనివాసరావుకు రూ.54150, 19వ వార్డుకు చెందిన ఎం మౌనికకు రూ.30వేలు, 20వ వార్డుకు చెందిన షేక్ బాషాకు రూ.20524, విలువైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు దాదా దాసు, ఇట్టా భాస్కర్, కేళి వెంకటేశ్వరరావు, అద్దంకి మురళి, సాంబశివరావు, పోతాబత్తిన శ్రీనివాసరావు, పుష్పాంజలి, లావణ్య, ఓలేటి రాము, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే పీజీ ప్రవేశాలు కల్పించాలి

మంగళగిరి సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కామన్ పీజీ సెట్‌ను రద్దు చేసి పాత పద్ధతిలోనే పీజీ ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని కోరుతూ ఆలిం డియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఐసా) ఆధ్వర్యంలో బుధవారం మంగళగిరి లోని ఏపీ ఉన్నత విద్యామండలి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మండలి ఛైర్మన్ మధుమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఐసా రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానాన్ని రద్దు చేసి, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెం.77ను రద్దు చేయా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐసా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం అనిల్‌కుమార్, వివిధ జిల్లాల కార్యదర్శులు అఖిల్, అప్పలస్వామి, మహేష్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు

మేడికొండూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు తెలిపారు. పాలడుగు గ్రామంలో మండల అధ్యక్షుడు బాషా అధ్యక్షతన బుధవారం కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తిరుపతిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరువయ్యే విధంగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైవీ సుబ్బారావు, రాష్ట్ర పదాధికారి కొక్కెర శ్రీనివాస్ యాదవ్, చరక కుమార్‌గౌడ్, తాడికొండ అసెంబ్లీ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు చిలకా బాల కోటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూను సందర్శించిన ఆస్ట్రేలియా యూనివర్సిటీ ప్రతినిధి

తాడేపల్లి (వడ్డేశ్వరం), మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఆస్ట్రేలియాలోని సిడ్నీ పట్టణంలో ఉన్న యూనివర్సిటి ఆఫ్ టెక్నాలజీ సిడ్నీ (యూటీఎస్) ప్రతినిధి డాక్టర్ సెబాస్టియన్ కుంట్జ్ బుధవారం కేఎల్ డీమ్డ్ యూనివర్సిటిని సందర్శించారు. యూనివర్సిటిలో చదువుతున్న విద్యార్థులు పరిశోధనా రంగంలో పని చేస్తున్న ప్రొఫెసర్లతో కేఎల్ యూనివర్సిటితో ఒప్పందాలకు సంబంధించిన ప్రతిపాదనలపై వారు చర్చల కోసం వచ్చారని, డాక్టర్ కిషోర్‌బాబు తెలిపారు. విద్యా విషయక అంశాల్లో అకడమిక్స్ డీన్ ప్రొఫెసర్ హరికిరణ్‌తో లోతైన చర్చలు జరిగాయని వివరించారు. యూటీఎస్, కేఎల్‌యూల మధ్య గల పాఠ్య ప్రణాళికల్లో అంతర్యాన్ని గుర్తించి ఇరువైపులా చదువుకునే విద్యార్థులకు సమగ్ర పాఠ్యాంశ బోధనకై ఒక ఒప్పందానికి వచ్చినట్టు వారు వెల్లడించారు. అనంతరం రీసెర్చ్ డీన్ మాధవ్‌తో చర్చించారన్నారు. సమన్వయకర్తలుగా విదేశీ సంబంధాల డైరెక్టర్ విజయ మారుతి, డిప్యూటి డైరెక్టర్ గోపికృష్ణ పాల్గొన్నారని చెప్పారు. అనంతరం ఆస్ట్రేలియా ప్రతినిధిని సత్కరించారు.

కౌలు రైతు చట్టం అమలు చేసి గుర్తింపు కార్డులివ్వండి

మేడికొండూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం చేసిన ఎన్నికల వాగ్దానం మేరకు కౌలు రైతు చట్టం వర్తింప జేసి రైతులకు గుర్తింపు కార్డులివ్వాలని కౌలు సంఘం నాయకులు బొట్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్రల సందర్భంగా బుధవారం మేడికొండూరు, యలవర్తిపాడు గ్రామాల్లో ఆయన రైతు సంఘం నాయకులతో కలసి రైతులతో మాట్లాడారు. కౌలు రైతులకు వెంటనే కౌలు చట్టం చేసి భూ యజమాని ప్రమేయం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఆర్థికంగా రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం యలవర్తిపాడు కార్యదర్శి సైనికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఇమామ్ షరీఫ్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం ప్రసంగం కోసం ప్రజానీకం ఎదురుచూపు

● జనసేన ప్రత్తిపాడు సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు

గుంటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): జనసేన 12వ ఆవిర్భావ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసే ప్రసంగం కోసం రాష్ట్ర ప్రజానీకం ఎదురు చూస్తున్నదని ఆ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం నియోజకవర్గంలోని పెదనందిపాడు మండలం వరగాని గ్రామంలో సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొర్రపాటి మాట్లాడుతూ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సాధికార సారధుల నియామకం

ఫిరంగిపురం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : స్థానిక టీడీపీ కార్యాలయంలో కుటుంబ సాధికార సారధుల నియామకంపై బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కొత్తపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం, కుటుంబ సాధికార సారధుల నియామకంపై అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ఆయన తెలిపారు. ప్రతి 60 ఓట్లకు ఇద్దరు సారధులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మండవ నరసింహారావు, కటికల రామ కోటేశ్వరరావు, హృదయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏఐతో ఫార్మా రంగంలో విప్లవాత్మక మార్పులు



ఏఐ అండ్ మిషన్ లెర్నింగ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రంజిత్ బార్షికర్ తదితరులు

తాడికొండ(లాం), మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా ఫార్మసీ, ఆరోగ్య సంరక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చునని జెనీవా యునైటెడ్ నేషన్స్ అడ్వైజర్ క్యూటీడీ ఇంటర్నేషనల్ సీఈవో డాక్టర్ రంజిత్ బార్షికర్ పేర్కొన్నారు. బుధవారం లాం చలపతి ఫార్మసీ కళాశాలలో ట్రాన్స్‌ఫార్మింగ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ ఫార్మకో ఎకనామిక్స్ త్రూ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ అను అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. సదస్సును ఇస్పార్ ఇండియా - అమరావతి చాప్టర్, ఫార్మకాలజీ, ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంజిత్ బార్షికర్ మాట్లాడుతూ ఏఐ మందుల అభివృద్ధి, వ్యాధుల నిర్ధారణ, వ్యక్తిగత చికిత్స, ఆటోమేషన్ వంటి అనేక విధానాల్లో ఉపయోగపడుతుందన్నారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ కంప్యూటర్లకు మానవ మేధస్సు లాంటి సామర్థ్యాన్ని అందించే సాంకేతికత అని అన్నారు. సదస్సుకు 11 రాష్ట్రాల నుంచి 1250 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు, సెక్రటరి వై సుజిత్‌కుమార్, మలేషియా క్వెస్ట్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డీన్ దాతుక్, ప్రొఫెసర్ అల్లేన్ మాథ్యూస్, బెంగళూరు ఆక్సోక్రోమోపోర్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి శ్రేయస్ బూర్జి, ఈజిప్ట్ కింగ్ సాల్మన్ ఇంటర్నేషన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఫతు మన్సూర్, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్టర్ ఎం విలియం క్యారీ, క్లిన్ ఫార్మేట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.మహేష్, ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటీ బ్రాంచి ప్రారంభం



కాకతీయసొసైటీ దుగ్గిరాల బ్రాంచిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

దుగ్గిరాల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఖాతాదారుల శ్రేయస్సును దృష్టా మెరుగైన సేవలనందించే బ్యాంకుల్లో ది కాకతీయ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిక్ కో-ఆపరేటివ్ సొసైటీ లి. ఒకటని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. దుగ్గిరాలలో కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటీ నూతనశాఖను బుధవారం ప్రారంభించారు. అనంతరం ఖాతాదారులను ఉద్దేశించి జరిగిన సమావేశంలో ఆలపాటి మాట్లాడుతూ దావులూరు లక్ష్మీ కాంతారావు వంటి సమర్థుడైన ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న బ్రాంచి అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. గుంటూరు పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, బీజేపీ జిల్లా అధ్యక్షుడు తిరుమలరావు, జిల్లాకార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ శంకుస్థాపన



ఆలయ శంకుస్థాపన పూజలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

తాడికొండ (పొన్నెకల్లు), మార్చి 12(ఆంధ్రజ్యోతి): శ్రీహరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం పొన్నెకల్లులో ఘనంగా నిర్వహించారు. బుధవారం పొన్నె కల్లులోని పీఎస్ఆర్ ఇన్‌ఫ్రా టెంపుల్ సిటీలో నూతనంగా అయ్యప్పస్వామి దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. వేద మంత్రాల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎస్ఆర్ ఇన్‌ఫ్రా ఎండీ ఒంగోలు శ్రీనివాసరావు, పీఎస్ఆర్ ఇన్‌ఫ్రా ఎండీ వడ్లమూడి రాజేంద్రప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు తలశిల ప్రసన్న కుమార్, నీటి సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి మధుసూదనరావు, పొన్నెకల్లు గ్రామ అధ్యక్షుడు కాంతారావు, సర్పంచ్, తాడికొండ సర్పంచ్ ఓంకార్, రావెల గోపాలకృష్ణ, భాష్యం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలి

మంగళగిరి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలు, ఫీల్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ వైద్య మిత్ర కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చవ్వాకుల గోవిందు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎన్టీఆర్ వైద్య సేవ హెల్త్‌కేర్ ట్రస్టులో అధికారులకు వినతిపత్రం అందజేశారు.



తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

● డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అన్నపూర్ణ

తెనాలి, మారీసుపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): గర్భస్థ శిశు లింగనిర్ధారణ చట్టరీత్యా నేరమని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఇ. అన్నపూర్ణ అన్నారు. బుధవారం కొత్తపేటలోని తెనాలి ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో గర్భస్థ శిశు లింగనిర్ధారణ నిషేధ చట్టం అమలుకు డివిజన్ స్థాయి సలహాసంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ పత్రం స్కానింగ్ ధరలు, వైద్యశాల ఫీజుల పట్టిక కనిపించేలా బోర్డులు పెట్టాలన్నారు. ఈ చట్టం అతిక్రమిస్తే శిక్షార్హులవుతారని స్కానింగ్ సెంటర్ల గుర్తింపు రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ హరిణి, సురేష్, వినీల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీల్‌కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ ముమ్మనేని భానుమతి, నాళం శ్రీమన్నారాయణ, పెనుగొండ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ప్రారంభమైన సదరం రీ వెరిఫికేషన్

తెనాలి రూరల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం సదరం రీ వెరిఫికేషన్ ప్రారంభమైంది. వివిధ ప్రాంతాల నుంచి ఒక్కో విభాగంలో దాదాపుగా 100మంది వరకూ హాజరై పరీక్షలు చేయించుకున్నారు. వైకల్యశాతాన్ని పరీక్షించిన వైద్యులు ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. గురు, శుక్రవారాల్లో కూడా శిబిరం కొనసాగుతుందని ఆసుపత్రి వర్గాలు తెలిపారు.

ఉపాధి కూలీలు సమయపాలన పాటించాలి

● డీఆర్‌డీఏ ఏపీవో వెంకయ్య

కొల్లిపర, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పనుల కూలీలు సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని డీఆర్‌డీఏ ఏపీవో వెంకయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, చెముడుబాడు,దంతలూరు, అత్తోట తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ పేదప్రజలకు ఉపాధి కల్పించటానికే ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలియజేశారు. ఉపాధిహామీ పనుల్లో పాల్గొనే కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కూలీలకు కొలతలు బట్టి వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు వల్లభాపురం బుజ్జిబాబు, కనపర్తి సాగర్, వి.రాజేంద్ర, కోటేశ్వరరావు, సునీల్ పాల్గొన్నారు.



కొల్లిపరలో శ్రీజనార్దనస్వామికి పుష్పాలతో పూజలు నిర్వహిస్తున్న పండితులు, భక్తులు

ఘనంగా ముగిసిన జనార్దనస్వామి బ్రహ్మోత్సవాలు

కొల్లిపర, మార్చి 12(ఆంధ్రజ్యోతి): కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్దనస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పండితులు పూజలు నిర్వహించారు. బుధవారం పండితులు జగన్నాథాచార్యులు, పోగుల రామలింగేశ్వరశర్మ, ప్రసాదశర్మ, యోగానంద పృధ్వీభార్గవ్, వీరభద్రేశ్వర శర్మ, వెంకటేశ్వరశర్మ, సీతారామాచార్యులు, నాగరాజుశర్మలు స్వామివారికి అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలతో పూజలు చేయటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారికి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచన, రక్షాధారణ, ధ్వజారోహణ వంటి పూజల అనంతరం భక్తులకు మంత్ర పుష్పం, తీర్థప్రసాదాలను అందజేశారు.

టీడీపీ కార్యకర్త మృతికి ఎమ్మెల్యే సంతాపం

పొన్నూరు టౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పొన్నూరులోని ఐదో వార్డుకు చెందిన టీడీపీ క్రియాశీల కార్యకర్త షేక్ ఇలియాజ్ బుధవారం మృతిచెందారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఇలియాజ్ కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి సంతాపం తెలియజేశారు. పలువురు టీడీపీ నాయకులు ఇలియాజ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పొన్నూరు టౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని ఎంఈవో రాయల సుబ్బారావు అన్నారు. మండలంలోని శలపాడులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం గ్రామస్థులు అందజేసిన కుండీలలో పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఈవో మొక్కలు వలన కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ కేశన భద్రాచలం, వేణుగోపాలరావు, వరప్రసాదరావు, హెచ్ఎం బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

పొన్నూరు టౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న కీలక దశలో ఉన్నందున నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఏవో డి.వెంకట్రామయ్య తెలిపారు. మండలంలోని బ్రాహ్మణకోడూరు, వెల్లలూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మినుము, పెసర, మొక్కజొన్న, జొన్న పైర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సొపాటి వెంకట్రావు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత తెనాలిని సాదిద్దాం

● మునిసిపల్ కమిషనర్ శేషన్న



ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ శేషన్న తదితరులు

తెనాలి, మారీసుపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ రహిత తెనాలిని సాధిద్దాం అని మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న అన్నారు. బుధవారం స్థానిక రజకపేటలోని చాకలి ఐలమ్మ పార్కులో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న అధికారులతో కలసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 120 మైక్రాన్స్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వస్తువులను వినియోగించడం వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. అందుకే సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించామన్నారు. పురపాలక సంఘంలోని గాని శివాజీచౌక్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను అందజేసి ప్రోత్సాహక బహుమతులను పొందవచ్చన్నారు. కిలో సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను అందజేసి ప్రోత్సాహక బహుమతుల కింద కిలో పంచదార, టమాట, సేమియా, అరడజను కోడిగుడ్లు, అరలీటరు పాలు, ఏదో ఒకటి తీసుకోవాచ్చన్నారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల అమ్మకం నిల్వ, కొనుగోలు చేస్తూ దొరికితే అపరాధ రుసుంతో పాటు లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల బదులుగా గుడ్డ సంచులను వినియోగించాలని కోరారు. పట్టణ ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ రహిత తెనాలి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఎడ్ల బల ప్రదర్శనను విజయవంతం చేద్దాం

● ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్



ఎడ్ల బలప్రదర్శన ఏర్పాట్లపై మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలిరూరల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దివంగత ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో తెనాలి వ్యవసాయ మార్కెట్‌లో ఈ నెల 29న ప్రారంభం కానున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శనను విజయవంతం చేద్దామని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎడ్ల బలప్రదర్శనకు తలపెట్టిన ఏర్పాట్లను ఆలపాటి రాజేంద్రప్రసాద్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ ఈ ఏడాది ఎడ్ల పోటీలతో పాటు రైతులకు వ్యవసాయంలో పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 18 టీమ్‌లుగా పోటీలు జరగనున్నాయన్నారు. టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేశన కోటేశ్వరరావు, సుంకర హరికృష్ణ, రావి చిన్ని, జొన్నాదుల మహేష్, మహ్మద్ ఖుద్దూస్, ఫణిదపు దుర్గ, ముల్లపూడి వెంకట్, రమ్య, తెలుగు మహిళలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వీవీఐటీ రంగస్థల వేడుక



బహుమతులు ప్రదానం చేస్తున్న వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్

పెదకాకాని, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన థియేటర్స్ డే వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సామాజిక శ్రేయస్సును కాంక్షిస్తూ వినోదం, విజ్ఞానం మేళవింపుతో వీవీఐటీ విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు బుధవారం అలరించాయి. ఈ వేడుకలో విభాగాల వారీగా ప్రదర్శించిన ఎనిమిది నాటికలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి నందీ పురస్కార గ్రహీత రౌతు వాసుదేవరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించగా విజేతలకు వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ బహుమతులు అందజేశారు. కలలు, ఆశయాలు అందుకునే క్రమంలో ఓ కుటుంబంలో తండ్రీకొడుకుల మధ్య ఏర్పడే అపోహలను ఈఈఈ విద్యార్థులు రూపొందించిన కుటుంబ కథ 'అవును మా నాన్నరైతే' ప్రథమ బహుమతి అందుకోగా, రియల్‌ఎస్టేట్ రంగంలో వినూత్న పోకడలను తెలుపుతూ హాస్యరూపంలో మెకానికల్ విద్యార్థులు ప్రదర్శించిన 'పుష్పవల్లి నిలయం' ద్వితీయ బహుమతి అందుకుంది. ఆచారాలు మనిషిలోని మంచితనాన్ని చంపివేయకూడదంటూ ఈసీఈ విద్యార్థులు రూపొందించిన ఓ ఊరు కథ 'కార్తీక దీపం' ప్రత్యేక బహుమతి అందుకుంది. సామాజిక మాధ్యమాలలో పోస్టులు ఇతరులపై ఏవిధంగా ప్రభావం చూపుతున్నాయో తెలుపుతూ ఐటీ విద్యార్థులు ప్రదర్శించిన 'కలియుగం', ఎస్ అండ్ హెచ్ విభాగం ప్రదర్శించిన 'విముక్తి', ధనం బంధాల మధ్య ఏ విధంగా కలహాలు తెస్తుందో తెలుపుతూ సీఎస్ ఈ విభాగం ప్రదర్శించిన 'జగన్నాటకం', కంప్యూటర్ సైన్స్ స్పెషలైజేషన్స్ విద్యార్థులు ప్రదర్శించిన బానిసత్వాన్ని అంగీకరించని ఓ ధైర్యవంతుడి కథ 'రామయ్య రాజ్యం', ధర్మానిదే గెలుపు అంటూ సివిల్ విద్యార్థులు ప్రదర్శించిన 'యుగ ధర్మం' వంటి విభిన్న నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రములో ప్రిన్సిపాల్ వై.మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ కె.గిరిబాబు, అడ్మిన్ డీన్ ఎస్. కుమారస్వామి, థియేటర్స్ డే సమన్వయకర్త షేక్ రసూల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఆదెమ్మ సత్రం సహకారం అభినందనీయం: మాదాల



విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న అతిథులు

పొన్నూరు టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అవ్వారు ఆదెమ్మ సత్రం అందిస్తున్న సహకారం అభినందనీయం అని ఏఎంసీ మాజీ చైర్మన్, మాదాల వెంకటేశ్వరరావు అన్నారు. పొన్నూరు పట్టణంలోని అవ్వారు ఆదెమ్మ సత్రంలో బుధవారం ఆదెమ్మ వర్ధంతి జరిగింది. ఆదెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పేద విద్యార్థులకు రూ.50వేల ఉపకారవేతనాలు అందించారు. 300మంది విద్యార్థులకు పుస్తకాలు, పాఠ్యసామగ్రి అందించారు. 500మంది కి అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదల విద్యకు ప్రోత్సాహం అందించేలా అవ్వారు ఆదెమ్మ ట్రస్టు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సత్రం అనువంశక ధర్మకర్త అవ్వారు వెంకటేశ్వరరావు, ఈవో భవానీ ప్రసాదరావు, బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు, హేమ సుందర గుప్తా, బసవరాజు జయశంకర్, కే కృష్ణసాయి, తదితరులు పాల్గొన్నారు.

రెండు వారాలకు మించి దగ్గు ఉంటే పరీక్షలు చేయించుకోవాలి

● టీబీ యూనిట్ సూపర్‌వైజర్ డాక్టర్ రవికుమార్

తెనాలి రూరల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రెండు వారాలకు మించి దగ్గు, కళ్లె పడటం, జ్వరం వంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని తెనాలి టీబీ యూనిట్ సూపర్‌వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ చెప్పారు. బుధవారం మండలంలోని అంగలకుదురు బీసీ హాస్టల్‌లో క్లాప్స్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లాప్ సొసైటీ ప్రెసిడెంట్ గోవింద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జి.సరోజని, ఎమ్ఎల్‌హెచ్‌పీ సౌజన్య, ఏఎన్ఎం లక్ష్మికుమారి, ఆశా కార్యకర్తలు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు

తెనాలి, మారీసుపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం కోసం భర్త, అత్త, మరిది వేధిస్తున్నారంటూ మహిళ ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఐతానగర్ చెందిన అత్తోట ఉషారాణికి మోదుకురుకు చెందిన లంకా సురేష్‌బాబుతో 2022 సంవత్సరంలో వివాహమైంది. సురేష్ బాబు పట్టణంలోని ఒక మెడికల్ షాపులో పనిచేస్తున్నాడు. వీరికి ఒక పాప. అయితే గత కొంతకాలంగా అదనపు కట్నం తీసుకురావాలని భర్త సురేష్‌బాబు, అత్త హేమలత, మరిది కిరణ్‌లు వేధింపులకు గురిచేస్తున్నారు. దీంతో ఉషారాణి బుధవారం పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేదల ఇళ్ల వాగ్దానం నెరవేర్చాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్

తెనాలి అర్బన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాల వాగ్దానంను నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గాంధీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, 9నెలలు గడిచినా సీఎం చంద్రబాబు వాగ్దానాలపై కార్యాచరణరూపొందించలేదన్నారు. దీనిపై ఈ నెల 22న తాలూకా కార్యాలయాల వద్ద ధర్నా చేపట్టామన్నారు.

ఐటీఐలో జాబ్‌మేళా

తెనాలి అర్బన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): తెనాలి ఐటీఐలో బుధవారం జాబ్‌మేళా నిర్వహించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేళాలో ముత్తూట్ ఫైనాన్స్, హెచ్-1 సొల్యూషన్స్, వైఎస్‌కే ఇన్ఫోటెక్, ఎస్ఆర్ పేమెంట్స్ కంపెనీలు మేళా నిర్వహించి 25మంది విద్యార్థులను ఎంపిక చేశారు. డిప్యూటీ కలెక్టర్ చంద్రముని, డీఆర్‌డీవో మేనేజర్ రాధిక, కో-ఆర్డినేటర్ రాజా, ప్రిన్సిపాల్ చినవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పురపాలక సంఘంలో విలీనం వద్దు

● ఆలూరు గ్రామ వాసుల తీర్మానం

పొన్నూరు టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పురపాలక సంఘంలో తమ గ్రామాన్ని విలీనం చేయవద్దని ఆలూరు గ్రామ వాసులు తీర్మానం చేశారు. పురపాలక సంఘంలో ఆలూరు విలీనంపై బుధవారం గ్రామసభ ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఆలూరు గ్రామం భౌగోళికంగా పట్టణానికి దగ్గరగా ఉన్నప్పటికి పురపాలక సంఘానికి రావాలంటే చుట్టూ తిరిగిరావాల్సిన నేపథ్యంలో పంచాయతీగానే ఉంచాలని గ్రామస్థులు కోరారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

తెనాలి అర్బన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): శ్రీరామనామ పారాయణ పూర్ణాహుతి యజ్ఞంలో సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. కొత్తపేటలోని తాలూకా జూనియర్ కళాశాల ఆవరణలో జరుగుతున్న పూర్ణాహుతి ఉత్సవాలలో బుధవారం నిర్వహించిన కల్యాణాన్ని భక్తులు తన్మయత్వంతో తిలకించారు. అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు.

డొంక ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించండి

● తహసీల్దార్ గోపాలకృష్ణ

తెనాలి రూరల్, మార్చి12 (ఆంధ్రజ్యోతి): కొలకలూరు - దుగ్గిరాల మండలం చింతలపూడి మధ్య ఆక్రమణకు గురైన డొంక మార్గాన్ని స్వచ్ఛందంగా తొలగించాలని మండల తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ చెప్పారు. బుధవారం మండలంలోని కొలకలూరులో డొంకమార్గాన్ని అధికారులు, రైతులతో కలిసి తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట పొలాలకు రాకపోకలు జరిపేందుకు డొంక మార్గంలో ఆక్రమణలు తొలగించేలా కృషిచేయాలని ఇటీవల తహసీల్దార్ గోపాలకృష్ణను పలువురు రైతులు కలిసి విన్నవించారు. స్పందించిన తహసీల్దార్ డొంక మార్గాన్ని పరిశీలించి ఆక్రమణలు తొలగించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీ, యడ్ల లింగయ్య కాలనీలలో స్థలాలకు సంబంధించి అందిన ఫిర్యాదుల పరిష్కారానికి ఆయా ప్రాంతాల్లో పర్యటించి వివరాలను నమోదు చేసుకున్నారు. పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



డొంక ఆక్రమణల వివరాలు పరిశీలిస్తున్న తహసీల్దార్ గోపాలకృష్ణ

కీటక జనిత వ్యాధులపై అవగాహన ఉండాలి

● తహసీల్దార్ గోపాలకృష్ణ



కరపత్రాలను ఆవిష్కరించిన తహసీల్దార్ గోపాలకృష్ణ, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఉమాకాంత్, బాలచంద్రమౌళి తదితరులు

తెనాలి, మారీసుపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలు కీటక జనిత వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ అన్నారు. స్థానిక బాలాజీరావుపేటలోని యడ్ల లింగయ్య కాలనీలో బుధవారం కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని మలేరియా అధికారులు సిబ్బందితో కలసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ కోటంరాజు వెంకటగోపాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది సూచనలను ఆచరించడం ద్వారా వ్యాధులకు గురికాకుండా ఉండవచ్చన్నారు. ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ప్రజలకు అవగాహన కోసం మలేరియా సిబ్బందితో కలసి జీవించి ఉన్న ల్వారాలను ప్రజలకు చూపి వారికి అవగాహన కలిగించారు. ముందుగా తహసీల్దార్ గోపాలకృష్ణ మలేరియా అధికారులతో కలసి దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రాలను అవిష్కరించి, దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలపై కరపత్రాలను పంపిణీచేస్తూ అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ సబ్ యూనిట్ అధికారులు శ్రీకంఠ ఉమాకాంత్, అందె బాలచంద్రమౌళి, సూపర్‌వైజర్లు బండారు మల్లేశ్వరావు, దాసరి నాగమల్లేశ్వరావు, హెల్త్ అసిస్టెంట్స్ షేక్ రషీద్, సయ్యద్ కరిముల్లా, రెవెన్యూ వీఆర్వో కామేశ్వరావు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.